

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

రాయలసీమ ప్రాజెక్టుల కోసం సీఎం జగన్ ఏనాడైనా పని చేశారా? టీడీపీ ముందుచూపుతో రాయలసీమ నీటి ప్రాజెక్టులు చేపడితే.. వైసీపీ ప్రభుత్వం వాటిని నాశనం చేసింది. రాయలసీమ ప్రాజెక్టుల కోసం టీడీపీ రూ.12,441 కోట్లు ఖర్చు చేస్తే.. వైసీపీ రూ.2011 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. రానున్న ఎన్నికల్లో వైసీపీని భూస్థాపితం చేస్తే తప్ప.. రాయలసీమకు న్యాయం జరగదు.

– నారా చంద్రబాబునాయుడు

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2283.5** కి.మీ.

1-8-2023 నడిచిన దూరం: **18.6** కి.మీ.

# అధికారంలోకి వచ్చాక నా శక్తేంటో చూపిస్తా




## సీమలో ప్రతి అంగుళానికి సాగునీరిచ్చే బాధ్యత నాది: చంద్రబాబు

- గోదావరి నీటిని బనకచర్లకు చేర్చటం నా జీవిత లక్ష్యం
- రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి
- కర్నూలు జిల్లా బాధ్యత తీసుకుంటానన్న చంద్రబాబు
- సిద్దేశ్వరం ప్రాజెక్టుపై కమిటి
- నందికొట్కూరు మెగా సీడ్ ప్రాజెక్టుని ముంచేసిన జగన్ ప్రభుత్వం

'సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి' యాత్రను కర్నూలు జిల్లా నందికొట్కూర నుంచి నిన్న ప్రారంభించిన తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాయలసీమను సస్యశ్యామలం చేయటానికి తన ఆలోచనలను.. సీమ ప్రాజెక్టులను విధ్వంసం చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వైఖరిని ఆ ప్రాంత ప్రజలకు, పలు సంఘాల నాయకులకు వివరించారు.

పలు సంఘాల నాయకులతో సంభాషిస్తూ.. 'వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక నా శక్తేంటో చూపిస్తా.. రాయలసీమలో ప్రతి అంగుళం భూమికి నీళ్లిచ్చే బాధ్యత నాది' అని హామీ ఇచ్చారు. సిద్ధేశ్వరం ప్రాజెక్టు కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఒక కమిటీ వేయాలని రైతుల కోరగా చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. పలు విషయాల సమగ్ర పరిశీలనకు పదవీ విరమణ చేసిన ఉన్నత స్థాయి ఇంజనీర్లను ఆ కమిటీలో సభ్యులగా పెడతామని అన్నారు.

రాయలసీమకు గ్యారెంటీ నీటి పేరుతో రాజకీయాలు జరిగాయని ఈ ప్రాంతానికి సాగునీటి ప్రాజెక్టుల కల్పన చేసింది ఎన్టీఆర్ అని.. తెలుగుగంగ ద్వారా సీమకు నీరిచ్చిన తరువాతనే ఇతరులకు నీరిస్తామని ఎన్టీఆర్ అనాడే స్పష్టం చేశారని చంద్రబాబు గుర్తుచేశారు.

3

---

సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై

## యుద్ధభేరి ప్రకటించిన చంద్రబాబు

- కర్నూలు జిల్లా నందికొట్కూరు నుంచి ప్రజాచైతన్య యాత్ర ప్రారంభం
- తెలుగు గంగ ద్వారా సీమకు క్రిష్ణా జలాలు తెచ్చిన ఘనుడు ఎన్టీఆర్
- ఓర్వకల్లులో అధినేతకు ఘనస్వాగతం

వివరాలు 4వ పేజీలో..

కేంద్రంపై అవిశ్వాస తీర్మానంపై

## లోక్‌సభలో చర్చ వచ్చేవారం

- మూడు రోజులపాటు చర్చ
- ప్రధాని మోదీ సమాధానం వచ్చే గురువారం
- ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టిన అమిత్ షా
- రాజ్యసభలో మణిపూర్ అంశంపై పట్టువీడని ప్రతిపక్షాలు

14

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో

## విజయవంతంగా పూర్తయిన యువగళం





- యువనేత లోకేష్‌కు ఉమ్మడి గుంటూరు నేతల అపూర్వ స్వాగతం
- వినుకొండ నియోజకవర్గంలో తొలిరోజు వెల్లువెత్తిన జనప్రవాహం

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 17రోజుల పాటు దుమ్మురేపిన యువ గళం పాదయాత్ర... మంగళవారం పల్నాడు జిల్లా వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. తొలిరోజు విను కొండ నియోజకవర్గంలో వేలాది ప్రజలు, నాయకులు, కార్య కర్తలు యువనేతకు అపూర్వస్వాగతం పలికారు. వినుకొండ నియోజకవర్గం ముప్పరాజు పాలెం వద్ద పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు నేతృత్వంలో యువనేతకు ఘనస్వాగతం పలికారు. వేదపండితుల ఆశీర్వచనాలతో యువనేతను పల్నాడు జిల్లా ప్రజలు స్వాగతించారు.

5

బీసీలను అవమానిస్తే

## సహించం

టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ

7

చంద్రబాబు పర్యటనకు

## భద్రత కల్పించాలి

డీజీపీకి తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ

8

అప్పు పుడితేనే

## అందరికీ పింఛన్లు

టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ

8

రైతుయాత్రపై

## ఉక్కుపాదం

ఎక్కడిక్కడ చెక్‌పోస్టులు, తనిఖీలు

9

# అధికారంలోకి వచ్చాక నా శక్తేంటో చూపిస్తా

సీమలో ప్రతి అంగుళానికి సాగునీరిచ్చే బాధ్యత నాది: చంద్రబాబు




(మొదటి పేజీ తరువాయి)

గోదావరి నీటిని కృష్ణా నదిలోకి పంపి తద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేయాలనుకున్న తన కలను జగన్ రెడ్డి విధ్వంసం చేశారని.. అధికారంలోకి వచ్చాక ఈ కలను సాకారం చేస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు. నందికొట్కూరుకు మూడు సాగునీటి ప్రాజెక్టులు తెస్తామని.. కర్నూలు జిల్లా అభివృద్ధి బాధ్యతలను తాము తీసుకుంటామని టీడీపీ అధినేత హామీ ఇచ్చారు.

వేలాదిమందికి ఉద్యోగాలు కల్పించే విధంగా నందికొట్కూరులో మెగా సీడ్ ప్రాజెక్టును తాము రూపొందిస్తే దాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఈప్రాంతానికి తీరని అన్యాయం చేశాడని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

అంతకుముందు విలేఖరుల సమావేశంలో సాగునీటి ప్రాజెక్టులను ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి విధ్వంసం చేసిన తీరును ఒక ప్రజంటేషన్ ద్వారా ఎండ గట్టారు. తాము అధికారంలో ఉన్న ఐదేళ్లలో సీమ నీటి ప్రాజెక్టులపై రూ.12,441 కోట్లు ఖర్చుపెట్టగా.. కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిన జగన్ రెడ్డి రాయలసీమ ద్రోహి అని తెలిపారు. కేసీ కెనాల్, తెలుగుగంగ, నగరి–గాలేరు ప్రాజెక్టులను టీడీపీనే చేపట్టిందని చెబుతూ.. గతంలో పలు ప్రాజెక్టుల వద్ద బసచేసి పనులను పరిగెత్తించానని చంద్రబాబు అన్నారు.




తాము అనుకున్నట్లు జరిగితే నల్లమల అడవిలో 32 కిలోమీటర్ల టన్నెల్ ద్వారా రాయలసీమకు 280 టీఎంసీల నీరు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

సిద్ధాపురం ప్రాజెక్టును 2018లో తాము ప్రారంభిస్తే జగన్‌రెడ్డి గత నాలుగేళ్లల్లో కాలువలు కూడా తవ్వలేదని, వేదవతి ప్రాజెక్టుకు నిధులు ఆపేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి ఇతర వైఫల్యాలను వివరిస్తూ.. గురు రాఘవేంద్ర కుడి కాలువ నిర్లక్ష్యం, పులకుర్తి ఎత్తిపోతలలో పూడిక కూడా తీయకపోవటం, ఆర్డీఎస్ కుడికాలువ పనుల నిలిపివేత, రివర్స్ టెండరింగ్ పేరుతో సీమ ప్రాజెక్టుల విధ్వంసం.. కొన్ని ఉదాహరణలని చంద్రబాబు తెలిపారు.

సముద్రంలోకి కలిసే గోదావరి నీళ్లపై పూర్తి హక్కు మనదేనని.. ఆ నీటిని సద్వినియోగం చేసుకుని, గోదావరి నీటిని బనకచర్లకు తీసుకెళ్లి రాయలసీమను సస్యశ్యామలం చేయటం తన జీవిత లక్ష్యమని చంద్రబాబు అన్నారు. నవ్యాంధ్రకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు చాలా సున్నితమైందని, దీని విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసి జగన్‌రెడ్డి ప్రభుత్వం పోలవరాన్ని అగమ్యగోచరం చేసిందని.. తమ కృషిని నిర్వీర్యం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గోదావరిని బనకచర్లకు తీసుకురావడమే నా లక్ష్యం

- స్పష్టం చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు



నంద్యాల: సముద్రంలోకి కలిసే గోదావరి నీళ్లపై పూర్తి హక్కు మనదేనని.. ఆ నీటిని సద్వినియోగం చేసుకుని, గోదావరి నీటిని బనకచర్లకు తీసుకువచ్చి రాయలసీమను సస్యశ్యామలం చేయటం తన జీవిత లక్ష్యమని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి ప్రకటించిన చంద్రబాబు మంగళవారం నంద్యాల జిల్లా బనకచర్ల ప్రాజెక్టును సందర్శించిన అనంతరం మాట్లాడుతూ నవ్యాంధ్రకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు చాలా సున్నితమైందని, దీని విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసి జగన్‌రెడ్డి ప్రభుత్వం పోలవరాన్ని అగమ్యగోచరం చేసిందని.. తమ కృషిని నిర్వీర్యం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 69నదులను అనుసంధానం చేస్తే ఏపీకి కరువు రాదన్నారు. రాయలసీమ పేరు ఎత్తడానికి కూడా జగన్‌కు అర్హత లేదు. నేను సీఎంగా ఉన్నప్పుడు ముచ్చుమర్రిలో 16 మిషన్లు పెట్టాం. కేసీ కెనాల్, తెలుగుగంగ, నగరి–గాలేరు ప్రాజెక్టులను మా పార్టీయే ప్రారంభించింది. గతంలో పలు ప్రాజెక్టుల వద్ద రాత్రి బస చేశా. అవుకు,మదనపల్లి కెనాల్, తోటపల్లి



రిజర్వాయర్ వద్ద నిద్రించాను. పనులు వేగవంతం అవుతాయనే ఉద్దేశంతోనే రాత్రి బస చేశాను. పట్టిసీమ నుంచి రాయలసీమకు నీరు ఇచ్చిన ఘనత మాదే. తెలుగుగంగ ప్రాజెక్టు ఆయకట్టు పెంచేందుకు వైసీపీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. తెలుగుగంగ ప్రాజెక్టులో లైనింగ్ పనులేమీ చేయలేదు. ఉమ్మడి రాష్ట్రంలో కర్నూలు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు ఎక్కువ ఖర్చు పెట్టాం. ఎస్ఆర్‌బీసీ, కేసీ కెనాల్, తెలుగుగంగ ప్రాజెక్టులకు ఎక్కువ నిధులు ఇచ్చాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక సాగునీటి



ప్రాజెక్టులను తీవ్రంగా నిర్లక్ష్యం చేసింది. గతంలో గోరుకల్లు రిజర్వాయర్ కు మరమ్మతులు చేసి నీరు నిల్వ చేసిన ఘనత మాకే దక్కుతుంది. వెలిగోడు ప్రాజెక్టుకు నాలుగేళ్లుగా కాల్వలు కూడా తవ్వలేదు. సిద్ధాపురం ప్రాజెక్టును 2018లో నేనే ప్రారంభించాం. సిద్ధాపురం ప్రాజెక్టుకు ఈ నాలుగేళ్లలో కాల్వలు కూడా తవ్వలేదు. వేదవతి ప్రాజెక్టుకు నిధులు ఇవ్వడం నిలిపేశారు. మద్దువలసను పట్టుబట్టి పూర్తి చేయడంతో ఆప్రాంతం సస్యశ్యామల మైంది. గుండ్రేవుల ప్రాజెక్టును నాలుగేళ్లుగా పట్టించుకోలేదు. టీడీపీకి పేరు వస్తుం దని గురురాఘవేంద్ర కుడి కాలువను పక్కన పెట్టారు. పులకుర్తి లిఫ్ట్ ప్రాజెక్టులో పూడిక కూడా తీయలేదు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆర్‌డీఎస్ కుడి కాలువ పనులు నిలిపేశారు. నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వవచ్చు. గోదావరి నీటిని బనకచర్లకు తేవడమే నా జీవిత లక్ష్యం. గోదావరి నీటిని రెండు రాష్ట్రాలూ వాడుకునే అవకాశం మెండుగా వుంది. రెండు రాష్ట్రాలు వాడుకున్న తర్వాత కూడా గోదావరి నీళ్లు మిగుల్తాయి. ప్రాజెక్టులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం చేపట్టాము. రోజుకో జిల్లాలో పర్యటించి అక్కడి ప్రాజెక్టుల గురించి వివరిస్తానని చంద్రబాబు తెలిపారు.



# సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై

# యుద్ధభేరి ప్రకటించిన చంద్రబాబు

- కర్నూలు జిల్లా నందికొట్కూరు నుంచి ప్రజాచైతన్య యాత్ర ప్రారంభం
- తెలుగు గంగ ద్వారా సీమకు క్రిష్ణా జలాలు తెచ్చిన ఘనుడు ఎన్టీఆర్
- ఓర్వకల్లులో అధినేతకు ఘనస్వాగతం



కర్నూలు: సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు యుద్ధభేరి ప్రకటించారు. కర్నూలు జిల్లా నందికొట్కూరు నుంచి చంద్రబాబు మంగళవారం ప్రజాచైతన్య యాత్ర ప్రారంభించారు. ముచ్చుమర్రి ప్రాజెక్టును సందర్శించిన అనంతరం నందికొట్కూరులో రోడ్‌షో నిర్వహించి, బహిరంగసభలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ హయాంలో సాగునీటి రంగానికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వ విధ్వంసకర విధానాల వల్ల ఇరిగేషన్ రంగం రివర్స్ అయింది. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై టీడీపీ యుద్ధభేరి ప్రకటించింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టుల పరిశీలన చేపడతాను. ప్రజలను చైతన్యవంతులను చేస్తాను. నందికొట్కూరు టూ పాతపట్నం యుద్ధభేరి యాత్రకు శ్రీకారం చుట్టాను. ఇక్కడ బయలుదేరి 2,500 కిలోమీటర్లు తిరిగి, ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకువస్తానన్నారు.

## సీమలో ప్రాజెక్టులు తెచ్చింది టీడీపీనే

రాయలసీమకు తాగు, సాగునీరు అందించే గేట్ వే బనకచర్ల. ఒకప్పుడు రాయలసీమలో నీటికోసం ఆందోళనలు జరిగాయి. 1983లో ఎన్టీఆర్ వచ్చాకే సీమ దశ మారింది. ఎస్.ఆర్.బీ.సీ తీసుకొచ్చి రాయలసీమను సస్యశ్యామలం చేసిన ఘనుడు ఎన్టీఆర్. తెలుగుగంగ ప్రాజెక్ట్ నిర్మాణానికి ముగ్గురు ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రిని ఎన్టీఆర్ ఒప్పించారు. కాలువల ద్వారానే నీరు వెళ్లాలి.. దారి పొడవునా మా రైతులకు నీరు అందాలని చెప్పి తెలుగుగంగ ద్వారా చెన్నైకి కృష్ణా జలాలు తరలించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్. ఇక్కడి హంద్రీ నదిపై నిర్మితమైన ప్రాజెక్ట్ నుంచి చిత్తూరు జిల్లాలోని నీవా నదికి నీళ్లు అందించడం కోసం కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సాగు నీరు అందించేలా చేపట్టిన ప్రాజెక్ట్ హంద్రీ-నీవా. గాలేరు-నగరి ఇక్కడే ప్రారంభమైంది. గాలేరు నుంచి నగరి వరకు నీళ్లివ్వాలని ఆలోచన చేసిన ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్టులు ప్రారంభించింది తెలుగు దేశం పార్టీ.. సీమకు నీళ్లిచ్చింది తెలుగుదేశం పార్టీ.. ఎన్టీఆర్ అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## సీమకు నీళ్లు లేకుండా చేసింది జగన్ రెడ్డే

తెలుగుగంగ,హంద్రీనీవా,ముచ్చుమర్రి, ఎస్.ఆర్.బీ.సీ ప్రాజెక్టుల్ని ప్రారంభించింది తెలుగుదేశమే. రాఘవేంద్ర, సిద్ధాపురం, గుండ్రేవుల, వేదవతి, వెలుగోడు, బనకచర్ల పనులు ప్రారంభిస్తే, జగన్ వచ్చి వాటిని నాశనం చేశారు. సీమలోని ప్రాజెక్టుల్లో నీళు లేకుండాచేసిన చరిత్ర హీనుడు ఈ ముఖ్యమంత్రి. నేను వచ్చాక సీమలో నీటిఎద్దడి సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టాను. ఏటా సముద్రం పాలవుతున్న వేలాది టీఎంసీల గోదావరి నీటిని సీమకు తరలించాలని సంకల్పించాను. ఒక్క అవకాశమివ్వండి అని వచ్చిన వ్యక్తికి అదేచివరి అవకాశం. ముద్దులు పెట్టినవారు.. ఇప్పుడు మిమ్మల్ని పిడిగుద్దులు గుద్దుతున్నారు. రాష్ట్రానికి అన్యాయం చేశారు. రాయలసీమకు తీరని ద్రోహం చేశారని చంద్రబాబు మండిపడ్డారు.

## ప్రాజెక్టులకు జగన్ చేసిన ఖర్చెంత?

నేను రాష్ట్రంలో సాగునీటి రంగానికి రూ.68వేల కోట్లు ఖర్చుపెడితే, జగన్ మొత్తం కలిపి పెట్టిన ఖర్చు రూ.22 వేల కోట్లు. రాయలసీమలో సాగునీటి రంగానికి నేను రూ.12,400 కోట్లు ఖర్చుపెడితే, రాయలసీమ ద్రోహి ఖర్చుపెట్టింది కేవలం రూ.2 వేలకోట్లు. దీనికి ఏం సమాధానం చెబుతారు? బూతులు తిట్టడం, సైకోలాగా ప్రవర్తించడం కాకుండా అడిగిన వాటికి ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. సమాధానం చెప్పలేకపోతే, ముక్కు సీమ నేలకు రాసి ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పి ఇంటికిపోవాలని సవాల్ చేస్తున్నా. రూ.10 లక్షలకోట్ల అప్పులు తెచ్చి, సీమ లోని ప్రాజెక్టులకు తూతూమంత్రంగా రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు. ప్రజలసొమ్ము, అప్పుల సొమ్ము అంతా అవినీతిపాలైందని చంద్రబాబు విమర్శించారు.

## గుంతలు పూడ్చలేని వాడు మూడు రాజధానులు కడతాడా?

ఈ ప్రభుత్వం ఇక ఉండేది 6 నెలలు. తమ్ముళ్లకు ఉద్యోగాలతో న్యాయం జరిగిందా? రోడ్లపై గుంతలు పూడ్చలేరుగానీ, ఈ సిగ్గుమాలిన ముఖ్యమంత్రి మూడు రాజధానులు కడతారా? సిగ్గుతో అందరం తలదించుకునే పరిస్థితి తీసుకొచ్చారు. కర్నూలుకు న్యాయరాజధాని తీసుకొచ్చారా? నేనే ఇక్కడ రూ.90కోట్లతో విమానాశ్రయం కట్టించా. దానికి ఈ ముఖ్యమంత్రి మరలా రిబ్బన్ కట్ చేసి, తన పేరు పెట్టుకున్నారు. స్టిక్కర్ ముఖ్యమంత్రి, పనికిమాలిన ముఖ్యమంత్రికి ధైర్యముంటే నందికొట్కూరుకు వచ్చి ప్రజలకు సమాధానం చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## సీమకు ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా?

నేను తీసుకొచ్చిన పదివేల ఎకరాల పారిశ్రామికవాడ పూర్తయితే ఇక్కడి యువతకు ఇక్కడే ఉద్యోగాలు లభించేవి. ఈ ముఖ్యమంత్రి ఒక్క కంపెనీ తీసుకొచ్చి ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా? ప్రపంచంలో అతి పెద్దదైన సోలార్ పార్క్ ఏర్పాటుచేస్తే, ఈ ముఖ్యమంత్రి లంచాలకోసం దాన్ని ఇప్పటి వరకు ఆపేశారు. జైన్ ఇరిగేషన్ ద్వారా రూ.365 కోట్లతో అహారశుద్ధి పరిశ్రమ తీసుకొస్తే, వారు పారిపోయే పరిస్థితి తీసుకొచ్చారు. అయోవా విశ్వవిద్యాలయం సహకారంతో విత్తనఉత్పత్తి కేంద్రాన్ని నందికొట్కూరులో ప్రారంభించాను. అది పూర్తయితే ఈ ప్రాంతం దేశానికే విత్తన రాజధానిగా నిలిచేది. రామ్‌కో సిమెంట్ పరిశ్రమ, ఉర్దూ యూనివర్సిటీ,జగన్నాథగుట్టపై ట్రిపుల్ ఐటీ తీసుకొచ్చాం. కర్నూలు ఆసుపత్రిని అభివృద్ధిచేశాం. అలగనూరు రిజర్వాయర్ నుంచి నందికొట్కూరుకు తాగునీరు ఇవ్వడానికి రూ.110కోట్లు మంజూరు చేశాం. నాలుగున్నరేళ్లలో ఒక్క పని జరిగిందా? సాగునీటి ప్రాజెక్టులు లేవు... పరిశ్రమలు లేవు... తాగునీరులేదు. ఇక్కడి నాయకులు ఇళ్లపట్టాల పేరుతో పేదలభూములు రూ.5 లక్షలకు కొని, రూ.60 లక్షలకు అమ్ముకున్నారని చంద్రబాబు ఆరోపించారు.

## నాణ్యత లేని మద్యంలో ప్రజల ప్రాణాలను హరిస్తున్న జగన్

ఇక్కడ ఒక మహానాయకుడు ఉన్నాడు.. విర్రవీగుతున్నాడు. రౌడీయిజం చేయకుండా సేవచేసి ప్రజల మనసులు గెలవండి. ఈ వైసీపీ నాయకుల్ని మురికి కాలువలో ముంచితే అప్పుడైనా బుద్ధి వస్తుందేమో? బటన్ నొక్కుడు కంటే బటన్ బొక్కుడు ఎక్కువైంది. పైన 10రూపాయలకు బటన్ నొక్కుతారు. కింద 90రూపాయలు కాజేస్తారు. అన్నింట్లో అవినీతే. మీరు తాగే మద్యం అసలు మద్యమేనా? నాసిరకం మద్యం ధరలు పెంచి అమ్ముతూ ప్రజల రక్తాన్ని తాగుతున్నారు. మద్యంపై వచ్చే ఆదాయమంతా తాడేపల్లి కొంపకు పోతోంది. నాణ్యతలేని మద్యంతో మీ ప్రాణాలు తీస్తున్నారు. టీడీపీ వచ్చిన తరువాత మంచి మద్యాన్ని తక్కువ ధరకే అందిస్తాం. ఇక్కడుండే మీకు ఇసుక దొరకదు..ఇక్కడి ఇసుక హైదరాబాద్, బెంగుళూరుకు పోతోంది. ఇసుక దందా.. మద్యం దందా.. ఖనిజాల దోపిడీ... విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఈ సొమ్మంతా ఎటు పోతోందని చంద్రబాబు ప్రశ్నించారు.

## టీడీపీ అధికారంలోకి వస్తే పెరిగిన విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తాం

రాష్ట్రంలో సోలార్, పవన, పంప్డ్ విద్యుత్ ఉత్పత్తిచేస్తే విద్యుత్ ఛార్జీలు పెంచాల్సిన పనిలేదు. మనకున్న వనరుల్ని సద్వినియోగం చేసుకుంటే, భారతదేశం ప్రపంచంలోనే అగ్రదేశమవుతుంది. టీడీపీ ప్రభుత్వం వచ్చినవెంటనే నూతన విద్యుత్‌పాలసీ తీసుకొచ్చి, విద్యుత్‌ఛార్జీలు తగ్గిస్తాం. మహానాడులో సూపర్ సిక్స్ ప్రకటించాను. మహిళలు, రైతులు, యువత భవితకు అనేక పథకాలు ప్రకటించాను. నా కష్టమంతా ప్రజలకోసమే.వారి సంతోషమే నా సంతోషం. యువగళం సూపర్ హిట్టయ్యింది. యువతలో చైతన్యం వచ్చిందని చంద్రబాబు అన్నారు.

## ఈ ముఖ్యమంత్రి నాతో పోటీపడి పనిచేయగలడా?

ఈ సైకో ముఖ్యమంత్రి నన్ను ఒక మాటన్నాడు. నేను ఎప్పుడూ సింహాన్నే. సింహంలానే బతుకుతా. నా వయస్సుని తప్పుపట్టాడు. ఈ ముఖ్యమంత్రి నాతో పోటీపడి పనిచేయగలడా? రాత్రి మొత్తం పనిచేసినా తెల్లారి మరలా ఉత్సాహంగా పనిచేస్తాను. 20ఏళ్ల తర్వాత జరగబోయేది ముందే ఆలోచించి, దానికి అనుగుణంగా ప్రణాళికలు వేస్తాను. ప్రతి ఎకరాకు నీరు, ప్రతి తమ్ముడికి ఉద్యోగం, ప్రతి మహిళ కళ్లలో సంతోషం కోసమే ఇవన్నీ చేస్తాను.

తెలుగుజాతి ప్రపంచంలో నెంబర్ -1 గా ఉండటానికి పనిచేస్తాను. తెలుగువాడు తలసరి ఆదాయార్జనలో ముందున్నాడు. ఫ్రస్టేషన్‌తో శాపనార్థాలు పెడితే భయ పడను. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కు కేవలం రూ. 2 వేల కోట్లు ఖర్చుపెట్టిన మీరు రాయలసీమ ద్రోహి..కాదా? నీరే మన భవిష్యత్ అని తెలుసుకోండి. నీరుంటే విద్యుత్ వస్తుంది.. పరిశ్రమలు వస్తాయి.. పంటలు పండుతాయి. 2019లో ఈ సైకో రాకపోతే, ఏపీ తెలంగాణను మించిపో యేది. అక్కడి వారు ఎవరూ సైకోల్లా విధ్వంసం చేయలేదు. అధికారంలోకి వచ్చి న వెంటనే, మా పిల్లలు గర్వపడేలా పరి శ్రమలు తీసుకొస్తాను. పోలవరం పూర్తి చేస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.









## ఉమ్మడి ప్రకాశం జిల్లాలో

# విజయవంతంగా పూర్తయిన యువగళం











వినుకొండ: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 17రోజుల పాటు దుమ్మురేపిన యువగళం పాదయాత్ర... మంగళవారం పల్నాడు జిల్లా వినుకొండ అసెంబ్లీ నియోజక వర్గంలోకి ప్రవేశించింది. తొలిరోజు వినుకొండ నియోజకవర్గంలో వేలాది ప్రజలు, నాయకులు, కార్యకర్తలు యువనేతకు అపూర్వస్వాగతం పలికారు. వినుకొండ నియోజకవర్గం ముప్పరాజు పాలెం వద్ద పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు నేతృత్వంలో యువనేతకు ఘనస్వాగతం పలికారు. వేదపండితుల ఆశీర్వచనాలతో యువనేతను పల్నాడు జిల్లా ప్రజలు స్వాగతించారు. యువగళానికి సంఘీభావంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలి వచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు తెనాలి శ్రావణ్ కుమార్, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనందబాబు, ధూళిపాళ్ల నరేంద్ర, యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, కొమ్మాలపాటి శ్రీధర్, కోవెలమూడి రవీంద్ర, నజీర్ అహమ్మద్, వేగేశన నరేంద్ర వర్మ, మన్నవ మోహనకృష్ణ, చదలవాడ అరవింద్ బాబు, భాష్యం ప్రవీణ్, కందుకూరి వీరయ్య, గోనుగుంట్ల కోటేశ్వర రావు, పోతినేని శ్రీనివాస్ తదితరులు యువనేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. వినుకొండ కార్యకర్తలు భారీ గజమాలలు, స్వాగతద్వారాలు, బాణాసంచా మోతలతో హోరెత్తించారు. దారిపొడవునా మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీస్తూ హారతులు పడుతూ యువనేతకు అపూర్వ స్వాగతం పలికారు.దర్శి నియోజకవర్గం కెలంపల్లి నుంచి ప్రారంభమైన పాదయాత్ర ముప్పరాజుపాలెం వద్ద వినుకొండ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. అక్కడ నుంచి రాముడుపాలెం, జెసి నగర్, రవ్వవరం, పుచ్చనూతల, కొత్తరెడ్డిపాలెం, లక్ష్మీపురం, నూజెండ్ల మీదుగా గుర్రప్పనాయుడుపాలెం విడిది కేంద్రానికి చేరుకుంది. 172వరోజు యువనేత లోకేష్ 18.6 కి.మీ. ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2283.5 కి.మీ.ల మేర పూర్తయింది. బుధవారం సాయంత్రం వినుకొండ ఎన్టీఆర్ సర్కిల్లో జరిగే బహిరంగసభలో లోకేష్ ప్రసంగించనున్నారు.







### ప్రకాశంజిల్లా నేతల ఘన వీడ్కోలు

వినుకొండ నియోజకవర్గ శివార్లలో యువనేతకు ప్రకాశం నేతలు వీడ్కోలు పలికారు. ఎమ్మెల్యేలు డోలా బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, విజయకుమార్, పార్టీ నాయకులు దామచర్ల సత్య, నూకసాని బాలాజీ, ఎరిక్షన్ బాబు, దర్శి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ముప్పరాజుపల్లి వద్దకు చేరుకున్నారు. ప్రకాశం జిల్లా టీడీపీ నాయకులు యువనేతను హత్తుకొని ఉద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... తనను తోబుట్టువులా ఆదరించిన ప్రకాశం జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. ఏ కష్టమొచ్చినా పార్టీ కేడర్‌కు వెన్నంటి ఉంటానని భరోసా ఇచ్చారు. యువగళం స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో పసుపుజెండా రెపరెపలాడాలని చెప్పారు. నాయకులంతా కలసికట్టుగా పనిచేసి పార్టీని విజయపథంలో నడిపించాలని కోరారు.









## ఇన్‌ఛార్జి లేకపోయినా దర్శిలో యువగళం సూపర్ హిట్

- దర్శి నియోజకవర్గ నేతలు, కార్యకర్తలకు అభినందనలు
- త్వరలో బలమైన అభ్యర్థి... మంచి మెజార్టీతో గెలిపించండి
- దర్శి నియోజకవర్గ నాయకులతో యువనేత లోకేష్ భేటీ



దర్శి: ఇంఛార్జ్ లేకపోయినా దర్శిలో నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితో యువగళం పాదయాత్రను సూపర్‌హిట్ చేశారని యువనేత నారా లోకేష్ సంతోషం వ్యక్తంచేశారు. వినుకొండ నియోజక వర్గం పుచ్చనూతలలో దర్శి నియోజక వర్గానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంఛార్జులతో లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దర్శి నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. లోకేష్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో పట్టుదల ఉంది. దర్శిలో మనం గెలవబోతున్నాం..మంచి మెజారిటీ సాధించాలి. నిత్యం ప్రజల్లో ఉండే బలమైన అభ్య ర్థిని త్వరలో ప్రకటిస్తామన్నారు.

### ఎన్నికల తర్వాత ఇన్చార్జి వ్యవస్థ ఉండదు!

2024 ఎన్నికల తర్వాత ఇంఛార్జ్‌ల వ్యవస్థ ఉండదు. మండల, గ్రామ కమిటీలను బలోపేతం చేస్తాం. మండలాలు, క్లస్టర్లలో బాధ్యులు పార్టీని పటిష్టం చేయాలి. కమిటీల్లో ఉన్న ప్రతి ఒక్కరూ పని చేయండి. భవిష్యత్తుకు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి. వర్గ విభేధాలుంటే పక్కన పెట్టాల్సిందే. పంచాయతీ ఎన్నికల్లో బాగా ఇబ్బంది పడ్డారు. అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను విడుదల చేయకుండా ఈ ప్రభుత్వం ఇబ్బంది పెట్టింది. తప్పుడు కేసులతో మిమ్మల్ని వేధించింది. సీఎం సామాజికవర్గంలోనూ జగన్ పై తీవ్ర వ్యతిరేకత ఉంది. దొంగ ఓట్లపై దృష్టి పెట్టండి. మీరు అప్రమత్తంగా ఉంటే ప్రజల ఓట్లు తొలగించడం, దొంగ ఓట్లు చేర్చడం కుదరదు. పార్టీ తరపున చేయాల్సిన కార్యక్రమాలపై ఇక గట్టి ఫోకస్ పెట్టాలని లోకేష్ కోరారు.

# పొలాల రోడ్లు సరిగా లేవు: రవ్వవరం గ్రామస్తులు



వినుకొండ నియోజకవర్గం రవ్వవరం గ్రామస్తులు నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. టీడీపీ హయాంలో గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించారు. సైడు కాలువలు నిర్మించే సమయంలో ప్రభుత్వం మారాక పనులు చేపట్టలేదు. గ్రామంలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధార పడుతున్నారు. పొలాలకెళ్లే రోడ్లుసరిగా లేక ఇబ్బంది పడుతున్నాం. అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించండి.

### పుంత రోడ్ల నిర్మాణం చేపడతాం

జగన్మోహన్‌రెడ్డి దివాలాకోరు పాలనలో గ్రామీణరోడ్లు తటాకాలను తలపిస్తున్నాయి. గ్రామపంచాయితీలకు చెందిన నిధులను జగన్ ప్రభుత్వం దొంగిలించడంతో అభివృద్ధి కార్యక్రమాలు అటకెక్కాయి.

టీడీపీ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక సదుపా యాలు కల్పిస్తాం. గ్రామాలనుంచి పొలాలకు వెళ్లే పుంత రోడ్ల నిర్మాణం చేపట్టి రైతుల ఇబ్బందులను తొలగిస్తాం.



## తీవ్రమైన నీటిఎద్దడి: ముప్పరాజుపాలెం గ్రామస్తులు

వినుకొండ నియోజకవర్గం ముప్పరాజుపాలెం గ్రామస్తులు నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం అందించారు. గ్రామంలో 400 కుటుంబాలున్నాయి... తీవ్రమైన నీటిఎద్దడి ఉంది. ఫ్లోరైడ్ సమస్యతో నడుముల నొప్పులు, గారపళ్లు, మోకాళ్లనొప్పులతో బాధపడుతున్నాం. ఓవర్ హెడ్ ట్యాంక్నిర్మించి,ప్రతి ఇంటికీ కుళాయి సదుపాయం కల్పించాలి.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి.

### ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన మంచినీరు

రాష్ట్రంలో ప్రజలకు గుక్కెడు నీళ్లందించడం చేతగాని ముఖ్యమంత్రి లక్షలకోట్లతో సంక్షేమం చేశానని ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటు. గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సదుపాయం కల్పించుకునేందుకు కేంద్రం ఇచ్చిన నిధులను కూడా ఈ ప్రభుత్వం వినియోగించుకోలేకపోతోంది. జల్ జీవన్ మిషన్ అమలులో రాష్ట్రం 18వ స్థానంలో ఉంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి, ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన మంచినీరు అందిస్తాం.వ్యవసాయ పెట్టుబడులు తగ్గించి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం.

## ఫ్లోరైడ్ నీటితో తీవ్ర అనారోగ్యం

**రాముడుపాలెం గ్రామస్తులు**

వినుకొండ నియోజకవర్గం రాముడుపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాముడుపాలెం, పుచ్చనూతల పంచాయతీల్లో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాం. ఫ్లోరైడ్ నీటి వల్ల తీవ్ర అనారోగ్యం పాలవుతున్నాం.మా గ్రామంలో 300 కుటుంబాలు నివసిస్తున్నాం.ఓవర్ హెడ్ ట్యాంకు, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరు అందించాలి.మా ప్రాంతం మొత్తం వ్యవసాయ అధారిత ప్రాంతం.వ్యవసాయం, కూలీపనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నాం.పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను ఆదుకోవాలి.

### తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామాభివృద్ధికి గ్రహణం పట్టింది. పంచాయతీల అభివృద్ధికి కేంద్రం విడుదల చేసిన నిధులు రూ.9వేల కోట్లు జగన్ ప్రభుత్వం దొంగిలించింది. పంచాయతీల్లో బ్లీచింగ్ చల్లడానికి కూడా చిల్లిగవ్వ లేని దుస్థితి నెలకొంది. టీడీపీ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో 25వేల కిలోమీటర్ల సీసీరోడ్లువేశాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక రాముడుపాలెం గ్రామానికి తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం. వాటర్ గ్రిడ్ ద్వారా సురక్షిత నీటిని ఇంటింటికీ కుళాయిల ద్వారా అందిస్తాం.వ్యవసాయ పెట్టుబడులు తగ్గించి పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం.

## శ్మశాన వాటికలు లేక వాగుల్లో మృతదేహాల ఖననం

**పుచ్చనూతల జేసీ నగర్ వాసులు**

వినుకొండ నియోజకవర్గం పుచ్చనూతల జేసీ నగర్ వాసులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మాకు శ్మశాన వాటికలు లేక వాగుల్లో మృతదేహాలను ఖననం చేస్తున్నాం. శ్మశాన వాటిక స్థలం కోసం ఎంతలా పోరాడినా ఫలితం లేకుండా పోయింది. ఇళ్ల పట్టాల కోసం ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్నా ఇవ్వడం లేదు. స్థలాలు లేక ఇళ్లు నిర్మించుకోవాలంటే భారంగా ఉంది.ఖాళీ ప్రభుత్వ భూములను వ్యవసాయం చేసుకునేందుకు కేటాయించాలి. ప్రభుత్వాసుపత్రుల్లో సరైన సదుపాయాలు లేవు. దీంతో ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడింది. ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో లేక బయట నుండి కొనుగోలు చేస్తున్నాం. చేపలు పట్టుకునేందుకు వలలు, ఐస్ బాక్సులు అందించాలి.

### శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయిస్తాం

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతిస్కీమ్ లోనూ ఒక స్కామ్ ఉంటుంది.సెంటుపట్టాల పేరుతో పనికిరాని స్థలాలను కేటాయించి రూ.7వేల కోట్లు దోచుకున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడికి ఇంటిస్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తాం. జేసీ నగర్ లో శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయిస్తాం.జగన్ దివాలాకోరు ప్రభుత్వం కారణంగా ప్రభుత్వాసుపత్రుల్లో దూది, గాజుగుడ్డ కూడా లేని దుస్థితి నెలకొంది.ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలను మెరుగుపరుస్తాం. ఆదరణ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టి మత్స్యకారులకు వలలు, ఐస్ బాక్సులు సబ్సిడీపై అందిస్తాం.



## తాగు, సాగు నీటి సమస్యలతో ఇబ్బందులు:

**నూజెండ్ల గ్రామస్తులు**

వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉంది, మా మండలం ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతం కావడంతో నిత్యం అనారోగ్యాలకు గురవుతున్నాం. గ్రామంలో డ్రైనేజీలు లేక మురుగునీటితో ఇబ్బందులు పడుతున్నాం. మా గ్రామం నాగార్జునసాగర్ ఆయకట్టు చివరిప్రాంతంలో ఉండటంతో సాగునీటి సమస్య ఉంది. ప్రకాశం జిల్లా నుండి సాగర్ నీరు వచ్చి మా ప్రాంతంలో రెండు కాలువలుగా విడిపోయి గుంటూరుకు కూడా నీరు వెళుతుంది. ప్రకాశం జిల్లా నుండి మా ప్రాంతానికి నీరు రాకుండా ఎగువ రైతులు అడ్డుకుంటున్నారు. నీరు అందకపంటలు దెబ్బతినడంతో జీవనోపాధి కోసం వలసలు వెళ్లాల్సివస్తోంది. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

### ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు, వ్యవసాయానికి పుష్కలంగా నీరు

జగన్మోహన్ రెడ్డి చేతగాని పాలన రాష్ట్ర ప్రజలకు శాపంగా మారింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు గుక్కెడు నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉంది. జల్ జీవన్ మిషన్ అమలులో బీహార్ కంటే ఏపీని వెనుకంజలో నిలబెట్టిన దద్దమ్మ జగన్. టీడీపీ అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులన్నీ పునరుద్ధరిస్తాం.సాగర్ కాల్వల ఆధునీకరణ చేపట్టి కాల్వల చివరి వరకు రైతులకు సాగునీరు అందిస్తాం. వ్యవసాయానికి పుష్కలంగా నీరు అందజేసి వలసలను నివారిస్తాం.

మౌలిక సదుపాయాలను

## పూర్తిగా గాలికొదిలేశారు:

**గుర్రప్పనాయుడుపాలెం గ్రామస్తులు**

వినుకొండ నియోజకవర్గం గుర్రప్పనాయుడుపాలెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో సాగు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. సాగర్ కాల్వలను అభివృద్ధిచేసి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మాకు నీళ్లు అందించాలి. గ్రామంలో రోడ్లు, డ్రైనేజి వంటి మౌలిక సదుపాయాలను పూర్తిగా గాలికొదిలేశారు. అధికారులను అడిగితే నిధులు లేవని చెబుతూ కాలయాపన చేస్తున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలు పరిష్కరించండి.

### అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తాం

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసింది.గత నాలుగేళ్లుగా ఇరిగేషన్ వ్యవస్థను నిర్లక్ష్యం చేశారు. టీడీపీ హయాంలో సాగునీటి ప్రాజెక్టులపై రూ.68,294 కోట్లు ఖర్చుపెడితే, ఈ ప్రభుత్వం వచ్చాక నాలుగోవంతు ఖర్చుచేయలేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఇంటింటికీ కుళాయిని అందజేసి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. గ్రామపంచాయితీలకు అదనపు నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలను కల్పిస్తాం. సాగర్ కాల్వల ఆధునీకరణ ద్వారా సాగునీటి సమస్యను పరిష్కరిస్తాం.





# తీవ్రంగా తాగునీటి సమస్య : లక్ష్మీపురం గ్రామస్తులు

వినుకొండ నియోజకవర్గం లక్ష్మీపురం గ్రామస్తులు నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం అందించారు. గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. గ్రామానికి పంచాయతీ నిధులను ఈ ప్రభుత్వం కేటాయించడం లేదు. 500 మీటర్లు మేర సైడు కాల్వలు అవసరం ఉంది. ఎస్సీ, బీసీలకు టీడీపీ హయాంలో ఇళ్లు నిర్మించారు. ఈ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయడం లేదు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయి. రూ.650 ఉన్న గ్యాస్ రూ.1200కి పెరిగింది. విద్యుత్ ఛార్జీలు పెరుగుదల పేదలకు భారంగా ఉంది. బస్ ఛార్జీలు బాగా పెరిగాయి.అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించండి.

### వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు

జగన్ ప్రభుత్వానికి పన్నుల బాదుడుపై ఉన్న సౌకర్యాల కల్పనపై లేదు. గ్రామ పంచాయతీలకు చెందిన రూ.9 వేల కోట్లను ఈ ప్రభుత్వం దొంగిలించింది. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు చిల్లిగవ్వ లేని పరిస్థితి నెలకొంది. టీడీపీ అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం.గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తాం.జగన్ అధికారంలోకి వచ్చాక 9 విద్యుత్ ఛార్జీలు, 3సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచి జనం నడ్డివిరిచారు.అధికారంలోకి వచ్చాక జగన్ ప్రభుత్వం విధించిన అడ్డగోలు పన్నుల విధానాన్ని సమీక్షించి, ఉపశమనం కలిగిస్తాం.



## జగన్‌ది క్రిమినల్ బుర్ర... ఆయన చేసిన అప్పులు ఎవరు తీరుస్తారు?

**- వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన అయ్యన్నపాత్రుడు**



విశాఖ (చైతన్యరథం): జగన్ ది క్రిమినల్ బుర్ర, జగన్ జైలుకి వెళితే అప్పులు ఎవరు తీరుస్తారని మాజీమంత్రి, టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. విశాఖపట్నంలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో అయ్యన్న మాట్లాడుతూ పాదయాత్రలో మోసం చేసిన జగన్... అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజల్లోకి వస్తే తనపై ఎక్కడి దాడి చేస్తారోనన్న భయంతో తాడేపల్లి ప్యాలెస్ వదిలి బయటకు రాలేకపోతున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాలు గెలుస్తామని చెబుతున్న జగన్... ప్రజల్లో తిరగటానికి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు.

బ్రాందీ షాపులపై అప్పు తెచ్చిన ఘనుడు జగన్మోహన్‌రెడ్డి అని... విశాఖపట్నంలో రూ. 25 వేల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములు జగన్ తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. గోదావరి వరద బాధితులను పరామర్శించేనాథుడే లేడు అని అయ్యన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డి విశాఖను సర్వనాశనం చేశారు. ప్రైవేట్ వ్యక్తుల నుంచి రూ. 45 వేల కోట్లు విలువ చేసే భూములను బలవంతంగా విజయసాయిరెడ్డి లాక్కున్నారు. భూముల దోపిడీపై దమ్ముంటే విజయసాయిరెడ్డి చర్చకు వస్తారా అని అయ్యన్న సవాల్ చేశారు. తండ్రి, కొడుకులు పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిలు గనులను దోచుకుంటున్నారని, భారతి సిమెంట్‌ను అధిక ధరలకు కొనుగోలు చేసి జగనన్న కాలనీలు నిర్మిస్తున్నారని అన్నారు. జగన్ ది క్రిమినల్ బుర్ర, జగన్ జైలుకి వెళితే అప్పులు ఎవరు తీరుస్తారని అయ్యన్న ప్రశ్నించారు. ఏపీ భవిష్యత్తు కోసం రాక్షసుడు జగన్‌ను ఇంటికి పంపాలి అని అయ్యన్నపాత్రుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## ఓటర్ జాబితా సవరణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కార్యకర్తలకు బోడె ప్రసాద్ సూచన**

పెనమలూరు (చైతన్యరథం): ఓటర్ల జాబితాల్లో లోపాలు గుర్తించి, తెలియజేయాలని పార్టీ కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సూచించారు. కానూరు 35వ వార్డులో జరిగిన ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని స్థానికులతో మాట్లాడారు. ఒకే కుటుంబంలోని ఓట్లకు ఒకే డోర్ నంబరు ఉండాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికారపక్షం చేసే కుట్రల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు, పార్టీ అభిమానులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# బీసీలను అవమానిస్తే సహించం

- జగన్ బీసీ ద్వేషి అయితే.. బీసీ బంధువు చంద్రబాబు
- నాలుగేళ్లలో 60 మంది బీసీలను చంపేశారు
- వైసీపీ నాయకులు బీసీల పట్ల చేయని దుర్మార్గాలు లేవు
- ఖబడ్దార్.. వైసీపీ నిర్బంధం ఎంత పెరిగితే బీసీ వర్గాలు అంత రెచ్చిపోతారు
- టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ హెచ్చరిక



అమరావతి (చైతన్యరథం): గత నాలుగు సంవత్సరాల వైసీపీ పాలనలో బీసీలకు ఏం చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మండిపడ్డారు. బీసీల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీసీలు తిరగబడితే తిరగబడ్డవారిని పెయిడ్ ఆర్టిస్టులని మాట్లాడుతున్నారు. బీసీలను పెయిడ్ ఆర్టిస్టులన్నవారి నాలుక తెగ్గోస్తామని హెచ్చరించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. అన్ని విధాల రాష్ట్రాన్ని దెబ్బతీశారు. వైసీపీ పాలనలో అమరావతిని నాశనం చేశారు. ప్రాజెక్టులు పడకేశాయి. పోలవరం నిర్మాణ పనులు ఆగిపోయాయి. రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా పోయాయి. ఉన్న పరిశ్రమలను తరిమేశారు. కల్తీ మద్యం ఏరులై పారుతోంది. ఇసుక మాఫియా యథేచ్ఛగా జరుగుతోంది. ఎక్కడ చూసినా మనీ లాండరింగ్ సాగుతోంది. అనేకమంది వివిధ బాధలతో చనిపోతున్నారు. వీటన్నింటిని కప్పిపుచ్చుకోవటానికి, వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలవాలనే ఉద్దేశంతో బీసీ గళాన్ని ఎత్తుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అభివృద్ధివైపు వెళ్లకుండా అరాచకంవైపు వెళ్లింది. మళ్లీ కుర్చీలో కూర్చోవడానికి అదే పంథాలో నడుస్తున్నారు. ఒకరేమో బీసీలను పెయిడ్ ఆర్టిస్టులంటారు, మరొకరేమో బీసీలపై కొంగ జపం చేస్తుంటారు. మరొకరేమో చంద్రబాబు నాయుడికి బీసీలపై ప్రేమ లేదని మాట్లాడుతుంటారు. చంద్రబాబు బీసీ బంధువని రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. లోకేశ్ తన పాదయాత్రలో బీసీ గళం వినిపించడం కోసం 'జయహో బీసీ' కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీసీలు తండోపతండాలుగా రావడంతో వైసీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఏంచేయాలో తెలియక వారికి పిచ్చిపట్టిపోతోంది. బీసీలపై మర్డర్లు, మానభంగాలు, గ్యాంగ్ రేపులు, శిరోముండనాలు, సజీవదహనాలు, గృహ దహనాలు, కాళ్ళునరకివేతలు, నరికివేతలు, గ్రామ బహిష్కరణలు చేశారు. రుజువులు చూపిస్తాం సమాధానం చెప్పగలరా? ఎక్కడ చూసినా హింస, దౌర్జన్యాలు, దమనకాండలు జరుగుతున్నాయి. వందలాది బీసీలను వెలివేశారు. ఈ నాలుగేళ్లల్లో 60 మంది బీసీలను చంపేశారు. అనేక మందిని గ్రామ బహిష్కరణలు చేశారు. కొంతమంది బీసీలను కారణం లేకుండా జైళ్ళకు పంపారని అనురాధ విమర్శించారు.

**అక్కని ఏడిపించద్దన్నందుకు తమ్ముడి సజీవ దహనం**

బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో గౌడ కులానికి చెందిన ఒక అమ్మాయిని వైసీపీ నాయకుల అండ చూసుకొని కొంతమంది ఏడ్పిస్తుంటే.. ఎందుకు మా అక్కని ఏడ్పిస్తారు అని అడిగిన పాపానికి పొద్దున్నే ట్యూషన్‌కి వెళ్లినప్పుడు ఆ అబ్బాయి నోట్లో కాగితాలు కుక్కి కాళ్లు చేతులు కట్టేసి పెట్రోల్ పోసి తగులబెట్టారు. దానిపై ఇంతవరకు సరైన చర్యలు లేవు. వైసీపీ జెండా పట్టుకోలేదని, జై జగన్ అనలేదని తోట చంద్రయ్య అనే వ్యక్తిని హత్య చేశారు. చనిపోయేంతవరకు జై చంద్రబాబు అంటాను, టీడీపీ జెండానే మోస్తాను అని తోట చంద్రయ్య అనడం బీసీలకు తెలుగుదేశం పార్టీ పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతోందని అనురాధ అన్నారు.

**స్థానిక ఎన్నికల్లో బీసీలకున్న 34 శాతం రిజర్వేషన్‌ని 24 శాతానికి తగ్గించారు**

వైసీపీకి బడుగు బలహీనవర్గాలంటే ఎందుకంత చులకన భావమని అనురాధ ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు తీసుకొచ్చిన 34 శాతం రిజర్వేషన్‌ను వైసీపీ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించింది. 16,800 మంది బీసీలకు నాయకత్వం లేకుండా చేశారు. బీసీలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది. బడుగు, బలహీనవర్గాలకు చెందిన పార్టీ టీడీపీ. తెలుగుదేశం పార్టీ నాయకులు అడిగే ప్రశ్నలకు మహిళా కమిషన్ సమాధానం చెప్పలేకపోతోంది. వైసీపీ పట్ల బీసీలకు విరక్తి కలుగుతోంది. రూ. 75 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన 30 స్కీములు రద్దు చేశారు. 8వేల ఎకరాల అసైన్డ్ భూముల్ని వైసీపీ నాయకులు లాక్కున్నారు. చంద్రబాబునాయుడు టీటీడీ, తుడా, టీటీడీ ఈఓ, ఏపీ ఐఐసీ ఛైర్మన్ పదవులు, ప్రధాన మంత్రిత్వ శాఖలు బీసీలకిచ్చారు. మోపిదేవి వెంకటరమణ, జోగి రమేష్, కారుమూరి, రజనిలు పెయిడ్ ఆర్టిస్టులుగా మారి కారుకూతలు కూస్తున్నారు. బీసీలను బీసీలతో తిట్టించడం అన్యాయం. గవర్నమెంట్ ఆసుపత్రిలో అత్యాచారం జరిగితే పట్టించుకోని విడదల రజని ఒక మంత్రేనా అని అనురాధ ప్రశ్నించారు. వైసీపీ నిర్బంధం ఎంత పెరిగితే బీసీ వర్గాలు అంత రెచ్చిపోతాయి. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ మహిళగా నేను నిలబడితే.. 23 ఎమ్మెల్యే సీట్లు ఉన్నప్పటికీ నాపై పోటీకి అభ్యర్థిని నిలిపారు. నన్ను ఓడించడానికి తెగ ప్రయత్నించి విఫలమయ్యారు. తప్పకుండా బీసీలు వైసీపీకి గుణపాఠం చెబుతారు. వైసీపీ నాయకులు ఊరికే నోరు పారేసుకోవడం తప్ప చేసేదేమీ లేదు. వైసీపీకి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని గుర్తుంచుకోవాలి. ఈ విషయం తెలిసే వైసీపీ ముందస్తుగా ఎన్నికలకు వెళ్లలేకపోతోంది. ఇకమీదట ఎవరైనా వైసీపీ నాయకులు బీసీలను పెయిడ్ ఆర్టిస్టులంటే టీడీపీ చూస్తూ ఊరుకోదు. ఖబడ్దార్.. జాగ్రత్త అనురాధ హెచ్చరించారు.

## కోడి కత్తి దాడి కేసు విజయవాడ నుండి విశాఖ కోర్టుకు బదిలీ

**- ఇక ముందు విశాఖ ఎన్ఐఏ కోర్టులో విచారణ జరుగుతుందని వెల్లడించిన న్యాయమూర్తి**

**- 80 శాతం వాదనలు పూర్తయ్యాక బదిలీ సరికాదన్న శ్రీనివాస్ తరఫు లాయర్**

**- తదుపరి విచారణ ఆగస్ట్ 8కి వాయిదా**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై కోడికత్తితో జరిగిన దాడి కేసు విశాఖకు బదిలీ అయింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు విజయవాడ ఎన్ఐఏ కోర్టులో విచారణ సాగగా, ఇక ముందు విశాఖ ఎన్ఐఏ కోర్టులో జరుగుతుందని మంగళవారం కోర్టులో జరిగిన విచారణ సందర్భంగా న్యాయమూర్తి తెలిపారు. 2018 అక్టోబర్‌లో విశాఖ విమానాశ్రయంలో జగన్‌పై శ్రీనివాస్ అనే వ్యక్తి కోడికత్తితో దాడి చేశాడు. దాడికి పాల్పడ్డ నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నాటి నుండి విజయవాడ ఎన్ఐఏ కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఇప్పుడు ఈ కేసును విశాఖకు బదిలీ చేశారు. కేసు విచారణను ఆగస్ట్ 8న నిర్వహించాలని ఆదేశించారు. విచారణను విశాఖ కోర్టుకు బదిలీ చేయడాన్ని నిందితుడు శ్రీనివాస్ తరఫు న్యాయవాది గగన సింధు అభ్యంతరం వ్యక్తం



చేశారు. ఈ కేసులో 80 శాతం వాదనలు పూర్తైన తర్వాత మరో ప్రాంతానికి బదిలీ చేయడం సరికాదన్నారు. అయినప్పటికీ తమ వాదనలు ఎక్కడైనా పూర్తిస్థాయిలో వినిపిస్తామని, కేసు కొలిక్కి రావాలంటే జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాలని గగన సింధు అభిప్రాయపడ్డారు. నిందితుడికి బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ శ్రీనివాస్ తరఫు న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. మంగళవారం కేసు విచారణకు వచ్చింది. మరోవైపు ఈ కేసుపై జగన్‌కు వ్యక్తిగత హాజరు నుండి మినహాయింపు ఇవ్వాలని ఆయన తరఫు న్యాయవాదులు దాఖలు చేసిన పిటిషన్‌పైనా విచారణ జరిగింది.

## చంద్రబాబు సీఎం కావాలంటూ 24 కేజీల రొట్టెను పట్టుకున్న కోటంరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం) : నెల్లూరులోని బారాషహీద్ దర్గాలో కుటుంబ సమేతంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 24 కోరికలు తీరాలని, చంద్రబాబు సీఎం కావాలని, తాను తిరిగి ఎమ్మెల్యేగా గెలవాలని కోరుకుని ప్రత్యేకంగా తయారు చేసిన 24 కేజీల రొట్టెని ఆయన పట్టుకున్నారు. కులాలు, మతాలకి సంబంధం లేకుండా జరుపుకునే పండుగే భారషహీద్ రొట్టెల పండుగ అని తెలిపారు. 15 ఏళ్లుగా దర్గాతో నాకు అనుబంధం కొనసాగుతోందని కోటంరెడ్డి అన్నారు. ప్రతిపక్ష, అధికార పార్టీ ఎమ్మెల్యేగా తొమ్మిదేళ్లు దర్గా అభివృద్ధికి కృషి చేశానని.. రూ.15కోట్లు నిధులు మంజూరు చేయించానని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎవరితోనైనా కలసి పనిచేసేందుకు సిద్ధం ఉన్నామని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.

# అప్పు పుడితేనే అందరికీ పింఛన్లు

తొలిరోజు పంపిణీ కేవలం 36.26 శాతం

- రూ.3 వేల పింఛన్ ఇస్తానన్న హామీని ఎప్పుడు నిలబెట్టుకుంటారు
- టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శ



అమరావతి (చైతన్యరథం): తెల్లవారకముందే వాలంటీర్లు ప్రతిగడపకు వెళ్లి, ఒకటోతేదీన జీతాల మాదిరే ఠంఛన్‌గా పింఛన్లు అందిస్తున్నారని చెబుతున్న ముఖ్యమంత్రి మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న దానికి పొంతనలేదని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ అన్నారు. ఈ నెల తొలిరోజు మంగళవారం కేవలం 36 శాతం మందికి మాత్రమే పింఛన్లు పంపిణీ చేశారన్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఉపముఖ్యమంత్రి మంత్రి బూడి ముత్యాలనాయుడే చెప్పారని, 64 శాతం మందికి పింఛన్లు ఇవ్వలేకపోవడం జగన్ రెడ్డి వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం రఫీ విలేకరులతో మాట్లాడుతూ ఒకటో తేదీన కచ్చితంగా జరిగే చాలా పనులు జగన్ రెడ్డి వచ్చాక నిలిచిపోయాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఆపేశారు. పింఛన్లు ఒకటో తేదీన ఇస్తున్నట్టు డప్పులు కొట్టి, దాని అమల్లో కూడా బొక్కబోర్లా పడ్డారు. అప్పులు పుడితేనే వృద్ధులు, వికలాంగులు, వితంతవులు, గిరిజనులు, డప్పు కళాకారులకు పింఛన్లు అందుతాయి.. లేకపోతే లేదు. పింఛన్లు ఇవ్వలేక రకరకాల కారణాలు, ఆంక్షలతో 6లక్షల మందిని తొలగించి, అర్హులకు నాలుగేళ్లలో జగన్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారు. ఇది వాస్తవమో కాదో ఆయనే చెప్పాలి. సాక్షి మీడియాకు ప్రకటనలు ఇవ్వడంలో చూపుతున్న శ్రద్ధలో సగం కూడా జగన్ రెడ్డి, పేదలకు మంచిచేయడంలో చూపలేకపోతున్నారని తేలిపోయింది. రూ.1700 కోట్ల సొమ్ము పింఛన్ల రూపంలో ఇవ్వలేని జగన్ రెడ్డి, ఇక అసలైన పథకాల్ని ఏం అమలుచేస్తారని రఫీ ప్రశ్నించారు.

### నాలుగేళ్లు దాటినా రూ.3 వేల పింఛన్ ఇవ్వలేకపోయారు

అమ్మఒడి పథకానికి గత జూన్‌లో విజయనగరంలో బటన్ నొక్కితే ఇప్పటికీ దాదాపు 30నుంచి 40శాతం తల్లులకు అమ్మఒడి సొమ్ము అందలేదని రఫీ అన్నారు. కొందరికేమో రూ.4వేల నుంచి రూ.9వేల వరకు మాత్రమే అందాయి. బటన్ నొక్కుడు కార్యక్రమాన్ని జగన్ రెడ్డి కేవలం ప్రచార ఆర్భాటంగా మార్చారు. ఇతర పథకాలకు బటన్లు నొక్కుతున్న జగన్‌రెడ్డి పింఛన్లను ఎందుకు బటన్ నొక్కరు? జగన్‌రెడ్డి ప్రచారం కోసమే వాలంటీర్లను నియమించి, వారితో తన స్వప్రయోజనాలు కూడా నెరవేర్చుకుంటున్నారు. ఎన్నికల సమయంలో రూ.3వేల పింఛన్ ఇస్తానన్న జగన్, ప్రమాణ స్వీకారం చేసినరోజే మాట తప్పారు. నాలుగేళ్ల పాలన పూర్తయినా ఇప్పటికీ రూ.3వేలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారు. పింఛను రూ. 3 వేలు చేయకపోవటంతో ఈ నాలుగేళ్లలో పేదలకు రూ.27 వేల కోట్లు నష్టపోయారన్నారు. అప్పులు తెస్తున్న సొమ్ము, ప్రజలపై వేస్తున్న భారం తాలూకా సొమ్ము అంతా ఎటుపోతోందో తెలియదు. సంక్షేమం పేరుతో నాలుగేళ్లలో కేవలం రూ.2.30 లక్షల కోట్లు ఖర్చుపెట్టిన జగన్, అప్పులు తెచ్చిన రూ.7.50 లక్షల కోట్లు ఏం చేశారంటే సమాధానం లేదు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే జగన్ రెడ్డి అడ్డగోలుగా కాజేసిన ప్రజల సొమ్ము లెక్కలు తేలుస్తాం. పేదలకు రూ.3వేల పింఛన్ ఎప్పుడు ఇస్తారో జగన్ తక్షణమే సమాధానం చెప్పాలి. రూ.3 వేలు ఇస్తారా..లేక సీపీఎస్ రద్దు, మద్యపాన నిషేధం హామీల్లానే మాటతప్పుతారా అని రఫీ ప్రశ్నించారు.

### ప్రజలకు సక్రమంగా ప్రభుత్వం పథకాలు అందడంలేదు

పింఛన్లకు ఆద్యుడు దివంగత నందమూరి తారకరామారావు. అప్పటి వరకు రూ.200లు ఉన్న పింఛన్‌ను చంద్రబాబు హయాంలో రూ.2వేలకు పెంచారు. పింఛన్ల పంపిణీని టీడీపీ ప్రభుత్వం ఎప్పుడూ భారంగా భావించ లేదు.. బాధ్యతగానే భావించింది. జగన్ రెడ్డి జేబులో సొమ్ము ఇస్తున్నట్టు బాధపడుతున్నారు. టీడీపీ ప్రభుత్వం హిజ్రాలకు నెలకు రూ.3వేల పింఛన్ ఇస్తే జగన్ దాన్ని తొలగించారు. అలానే గిరిజనులు, మత్స్యకారులు, డప్పు కళాకారులకు ఇచ్చే పింఛన్లలో కోతపెట్టారు. రైతుభరోసా, అమ్మఒడి, విద్యా దీవెన, నేతన్ననేస్తం, వాహనమిత్ర, తదితర పథకాల్లో అత్తెసరు చెల్లింపులకు పరిమితమయ్యారు.

వాలంటీర్ వ్యవస్థతో ఠంఛన్‌గా ఇస్తున్నానని ప్రగల్భాలు పలికి బొక్కబోర్లాపడ్డారు. 45ఏళ్లు నిండిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు పింఛన్లు ఇస్తానన్న జగన్ ఆ హామీని విస్మరించారు. రాష్ట్రం అప్పుల కుప్పగా మారినా, ప్రజలకు పథకాలు అందడంలేదు అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది? చంద్రబాబు వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను పరుగులు పెట్టించి, సంపద సృష్టించి, ఆ సొమ్ముతో పేదలకు సంక్షేమ పథకాలు అందించారు. జగన్ రెడ్డేమో అప్పులు తెస్తే తప్ప ఎవరికీ రూపాయి ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారు. జగన్ రెడ్డి పింఛన్లు తొలగించి, తీరని అన్యాయం చేశారని లక్షలాదిమంది చంద్రబాబు, లోకేశ్‌లతో మొరపెట్టుకుం టున్నారు. ప్రచార యావ కోసమే జగన్ రెడ్డి జగనన్న సురక్ష తీసుకొచ్చాడు. దానివల్ల ఎవరికీ ఎలాంటి న్యాయం జరగలేదని రఫీ పేర్కొన్నారు. మంగళ వారం సాయంత్రం 4 గంటల సమయానికి మొత్తంగా రాష్ట్రంలో 36.26 శాతం మాత్రమే పింఛన్ల పంపిణీ పూర్తైంది. మిగిలిన వారికి అప్పులు పుడితేనే పింఛన్లు చెల్లిస్తారు. పింఛన్లకు తోడు రాష్ట్ర ఉద్యోగులు, ప్రభుత్వ పింఛన్ దారులకు చెల్లించడానికి రూ.6వేల కోట్లు కావాలి. వారికి ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి. దాంబికాలు పోకుండా జగన్‌రెడ్డి ఇప్పటికైనా తప్పు తెలుసుకోవాలి. పరిపాలన చేతగాక, మోసపుమాటలతో ఎవరినైతే జగన్ వంచిస్తున్నారో, వారే వచ్చేఎన్నికల్లో జగన్ రెడ్డిని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని రఫీ తేల్చిచెప్పారు.

# చంద్రబాబు పర్యటనకు భద్రత కల్పించాలి

- డీజీపీకి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ -



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టుల సందర్శన కోసం తమ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రారంభించిన పది రోజుల పర్యటనకు తగిన భద్రత కల్పించాలని రాష్ట్ర డీజీపీని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య కోరారు. ఆ మేరకు డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి మంగళవారం వర్ల రామయ్య లేఖ రాశారు. గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన అనేక నీటి పారుదల ప్రాజెక్టులను, తాగునీటి పథకాలను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందన్నారు.

గత ప్రభుత్వంలో వందల కోట్ల ప్రజాధనం ఖర్చు చేసిన ప్రాజెక్టులు నేడు శిథిలావస్థలో కొట్టు మిట్టాడుతున్నాయి. పొలాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతుల బాధలు దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేం దుకు ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు ప్రాజె క్టుల సందర్శన చేపట్టారు. మంగళవారం మొదలైన ఈ పర్యటన పది రోజులపాటు జరుగుతుంది. చంద్రబాబునాయుడి పర్యటనలకు తగిన భద్రతా ఏర్పాట్లు చేయండి. గతంలో సైతం చంద్రబాబు భద్రతలో అనేక వైఫల్యాల చోటుచేసుకున్నాయి. కొంతమంది పోలీసు అధికారులు కొన్ని దురుద్దేశాలతో భద్రతా ఏర్పాట్లను సరిగా చేయడం లేదు. అటువంటి అధికారులు తన

| 02.08.2023 (Wed) | | |
|---|---|---|
| 10.00 AM | Dep. | Ranganatha Swamy Function Hall, Jammalamadugu Town, Kadapa District (By Road) |
| 11.30 AM | Arr. | Gandikota CBR Lift Irrigation Phase – II, Kondapuram Mandal (Via : Muddanur Bypass, Kondapuram, Penji Ananthapuram - opp : Petrol Bunk) |
| 11.30 to 12.00 PM | | **Visit to Gandikota CBR Lift Irrigation Phase - II** |
| 12.00 PM | Dep. | Gandikota CBR Lift Irrigation Phase – II, Kondapuram Mandal (By Road) |
| 12.10 PM | Arr. | Thimmapuram Cross, Kondapuram Mandal |
| 12.10 to 01.15 PM | | **Interaction with Farmers** |
| 01.15 to 02.00 PM | | **RESERVED** |
| 02.00 PM | Dep. | Thimmapuram Cross, Kondapuram Mandal (By Road) |
| 03.00 PM | Arr. | Raghavendra Shamil, Pulivendula Town |
| 03.00 to 03.30 PM | | **Road Show** (Via:Raghavendra Shamil to Flower Shops Area) |
| 03.30 to 04.30 PM | | **Public Meeting** at Near Venkateswara Swamy Temple |
| 04.30 PM | Dep. | Near Venkateswara Swamy Temple, Pulivendula Town (By Road) |
| 07.00 PM | Arr. | MYR Function Hall, Anantapuram Town, Anantapuram District (Via : Nallareddypalli, Mudigubba, Bathalapalli) |
| | | **Night Halt** |
| | | **Further Programme Follows** |

విధులు సక్రమంగా నిర్వహించేలా ఆదేశించండి. టూర్‌లో ఎటువంటి భద్రతా వైఫల్యాలు చోటుచేసుకున్నా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వర్ల రామయ్య లేఖలో హెచ్చరించారు. చంద్రబాబు పర్యటన షెడ్యూల్‌ను లేఖకు జతచేశారు.

## కొవ్వూరులో ఎన్నికల సంఘం మార్గదర్శకాల ఉల్లంఘన

- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అశోక్‌బాబు లేఖ



అమరావతి (చైతన్యరథం): ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు ఆర్డీఓ ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఉల్లంఘిస్తున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్ బాబు ఫిర్యాదు చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదేశాలు లేవంటూ తెదేపాకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లను కొవ్వూరు నియోజకవర్గంలో బూత్ లెవెల్ ఆఫీసర్లు అడ్డుకుంటున్నారన్నారు. ఇది ఈసీఐ నిబంధనలను ఉల్లంఘించటమేనన్నారు. ఇందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి మంగళవారం రాసిన లేఖలో అశోక్‌బాబు కోరారు.

## నేటి నుంచి వరద ప్రాంతాల్లో టీడీపీ కమిటీల పర్యటన

- బాధితులకు అండగా రెండు కమిటీల ఏర్పాటు

అమరావతి (చైతన్యరథం): వరద ప్రభావిత రంపచోడవరం, పోలవరం నియోజకవర్గాల్లో బుధవారం నుంచి టీడీపీ కమిటీలు పర్యటించనున్నాయి. రెండు నియోజక వర్గాలలో కమిటీలు పర్యటించి సమగ్ర నివేదికను టీడీపీ కేంద్ర కార్యాలయానికి సమర్పిస్తాయి. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, వరద విపత్తుల నేపథ్యంలో ఆయా ముంపు ప్రాంతాల్లో బాధితులకు అండగా నిలవడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఫ్లడ్ కమిటీలను నియమించారు. పోలవరం ప్రాంతానికి నిమ్మల రామానాయుడు, గన్ని వీరాంజనేయులు, చింతమనేని ప్రభాకర్ సభ్యులుగా కమిటీని నియమించారు. రంపచోడవరం ప్రాంతానికి నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సభ్యులుగా కమిటీని నియమించారు. వీరు క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షిస్తారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

- ప్రభుత్వంపై మండిపడ్డ రమేశ్ కుమార్ రెడ్డి -



రాయచోటి (చైతన్యరథం): ప్రజలు నమ్మి వైసీపీని గెలిపిస్తే జగన్‌మోహన్‌రెడ్డి తన అరాచక, అవినీతి, తుగ్లక్ పాలనతో రోజు రోజుకు ప్రజల్లో విశ్వాసం కోల్పోతున్నాడని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేశ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన రాయచోటి పట్టణంలోని 21 వార్డులో రాష్ట్ర భవిష్యత్‌కు చంద్రబాబు గ్యారంటీ, మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచకాలను ఆయన ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడం ద్వారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. జగన్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరగలేదని, సంక్షేమ పథకాల పేర్లతో వైసీపీ నాయకులు ప్రజలను మభ్యపెట్టి కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు.

# రక్షక భటులు కాదు.. భక్షక భటులు

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం అవడంతో శాంతిభద్రతలు అదుపుతప్పాయని ప్రజలు భావిస్తున్నారు. పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ రెడ్డి వాడుకోవడం వల్ల ఈ పరిస్థితి దాపురించినట్లుంది. ప్రతిపక్ష నేతలకు, పార్లమెంట్, శాసనసభ్యులకే రక్షణ కరువైంది. ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి? వినుకొండ, తాడిపత్రి, కొండేపి, మాచర్ల, నర్సరావుపేట, కుప్పం, గన్నవరంలో తదితర ప్రాంతాల్లో ప్రతిపక్ష నేతలపై వైసీపీ మూకలు దాడులకు దిగినా పోలీసులు చోద్యం చూస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక నిరంకుశత్వంలో ఉన్నామా అనే అనుమానం కలుగుతోంది. కక్షసాధింపులు, పగ, ప్రతీకారాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి పాలన చేస్తున్నారు. రజాకార్లు కూడా ఇంతటి నిర్బంధాలను కొనసాగించలేదు. ఫాసిస్టులను, నాజీలను గుర్తుకుతెస్తున్నారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై 1,22,000 నేరాలు జరిగాయి. గత ప్రభుత్వ పాలనతో పోలిస్తే 2019-2021 మధ్య రాష్ట్రంలో బాలికల అపహరణ 53శాతం పెరిగింది. మహిళలపై జరిగిన నేరాలు, అఘాయిత్యాలు 43.45 శాతం పెరిగాయి. 8 గంటలకు ఒక అత్యాచారం, ప్రతి 12 గంటలకు ఒక కిడ్నాప్, ప్రతి గంటకు ఇద్దరు మహిళలపై లైంగిక వేధింపులు, ప్రతి మూడు గంటలకు ఒక హత్య, వారానికి సగటున నలుగురు ఎస్సీ, ఎస్టీ మహిళలపై అత్యాచారం, రోజుకు 9 మంది బాలికలు, 24 మంది మహిళలు అదృశ్యమవుతున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 22,278 మంది మహిళలు, 7,918 మంది బాలికలు అదృశ్యమయ్యారని కేంద్ర మంత్రి రాజ్యసభలో వెల్లడించడం వీటికి అద్దం పడుతున్నాయి. ఈ వాస్తవాలు వెల్లడించిన పవన్ కల్యాణ్ పై వైసీపీ నేతలు ముప్పేట దాడిచేసి తప్పుడు కేసులు పెట్టించారు. వాలంటీర్ల వేధింపుల ఘటనలు 4,320. అధికారికంగా నమోదుకానివి 36 వేల ఘటనలు ఉన్నాయి. వీటిపై ముఖ్యమంత్రికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా? ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగిన ఘటనలు 6,604, సైబర్ నేరాలు 5,660. గృహహింస ఘటనలు 15,065. సామూహిక అత్యాచారాలు 44. యాసిడ్ దాడులు 9. హత్యలు 991. స్థానికసంస్థల్లో మహిళలపై జరిగిన వేధింపులు 442 ఉన్నాయి. రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న వరుస అఘాయిత్యాలు, సంఘటనలు చూస్తే శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయనేది అర్థమవుతోంది. ఏలూరు జిల్లా కేఆర్ పురం ఐటీడీఏ పరిధిలో నాలుగో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని దారుణంగా హత్యచేశారు. ఒంగోలులో ఓ బాలికను ఇంట్లో బంధించి 15 రోజుల పాటు అత్యాచారం చేశారు. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం సంగపేటలో నందం సువర్ణ అనే దళిత మహిళను హత్య చేశారు. కొవ్వూరు మండలం పశివేదలలో ఈరుగల శ్రీనివాస్ అనే వ్యవసాయ కూలీ హత్యకు గురయ్యాడు. కడప జిల్లా ఎర్రగుంట్ల మండల పరిధిలోని రాయలసీమ థర్మల్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఉద్యోగిని రాడ్లతో బాది దారుణంగా హత్య చేశారు. గత నెలలో విశాఖ జిల్లాలోని అధికార పార్టీకి చెందిన ఎంపీ భార్య, కొడుకు, ఆడిటర్ లను కిడ్నాప్ చేశారు. రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన సంఘటన 48 గంటల వరకు పోలీసులకు తెలియలేదు. ఈ కిడ్నాప్ గురించి డీజీపీ ఇచ్చిన వివరణను చూసి ప్రజలు నవ్వుకున్నారు. పోలీసులే భక్షక భటులై సొంత పార్టీ పార్లమెంట్ సభ్యులను కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేసి తప్పుడు కేసులు పెట్టారు. రాజధాని ప్రాంతంలో రాళ్లు, చెప్పులతో దాడిచేస్తే



మన్నవ సుబ్బారావు

ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతిఒక్కరికీ ఉంటుందని అనాటి డీజీపీ సెలవిచ్చారు. ఇలాంటి బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తూ.. ముఖ్యమంత్రి పైశాచితక విధానాలు గుడ్డిగా అమలుచేయడం ద్వారా పోలీసు వ్యవస్థ చరిత్రహీనంగా మిగిలిపోతుంది. ముఖ్యమంత్రి ఆదేశాలతో కొంతమంది పోలీసు ఉన్నతాధికారులు చట్టాన్ని సమాధి చేస్తున్నారు. దీనివల్ల పోలీసు వ్యవస్థకే మాయని మచ్చలా మిగిలిపోనుంది. ఈ మధ్య కాలంలో జరిగిన నేరాలు-ఘోరాలు రాష్ట్ర ప్రజలను షాక్ కు గురిచేశాయి. తన అక్కను అల్లరి చేయొద్దని ప్రశ్నించిన పదవ తరగతి విద్యార్థి అమర్నాథ్ గౌడ్ ను పట్టపగలే పెట్రోల్ పోసి తగులబెడితే శాంతిభద్రతలు ఉన్నట్లా? అధికార పార్టీ ఎమ్మెల్సీ దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేశారు. ప్రకాశం జిల్లాలో దళిత మహిళ హనుమాయమ్మను ట్రాక్టర్‌తో గుద్ది తొక్కించి చంపింతే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్లా? లేనట్లా? నెల్లూరులో టాబ్లెట్ల కోసం మెడికల్ షాప్ కు వెళ్తున్న మహిళను అందరూ చూస్తుండగా లాక్కెళ్లి గ్యాంగ్ రేప్ చేస్తే శాంతి భద్రతలు సజావుగా ఉన్నాయని చెప్పడం హాస్యాస్పదంగా లేదా? చిత్తూరు పోలీసు స్టేషన్లో సాక్షాత్తు పోలీసు జీపును దొంగలిస్తే, ఆ విషయం ఆరు గంటల వరకు పోలీసులకు తెలియదంటే డీజీపీ దీనిపై ఏం సమాధానం చెబుతారు?

సీఎం సొంత నియోజకవర్గమైన పులివెందులలో దళిత వృద్ధుడిని అధికార పార్టీ దుండగులు కర్రలతో అందరూ చూస్తుండగా కొట్టి చంపారు. ఈ విషయం ముఖ్యమంత్రికి తెలిసినా మౌనంగా ఉండటం దేనికి సంకేతం? అనంతపురం లో తుమ్మల వంశీ అనే వ్యాపారి తన భూమిని అధికార పార్టీ పెద్దలు కబ్జా చేశారని మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. నందికొట్కూరులో ఒక ముసలమ్మ పీక కోసి హంతకులు నిర్భయంగా బయటికి వెళ్లి యథేచ్ఛగా తిరుగుతున్నారు. తాడిపత్రిలో నిద్రపోతున్న వ్యక్తులపై పెట్రోలు పోసి తగలబెడితే శాంతి భద్రతలు ఉన్నట్లా? మద్యం, ఇసుక అక్రమాలను ప్రశ్నించిన వారిని కిరాతకంగా చంపేశారు. ఇసుక అక్రమ రవాణాను ప్రశ్నించిన వరప్రసాద్ అనే యువకుడిని పోలీస్ స్టేషన్లోనే గుండుకొట్టి అవమానించారు. జడ్ ప్లస్ కేటగిరీ ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఇంటిపై జోగి రమేష్ అల్లరి మూకలతో దాడిచేశారు. అదే విధంగా నిత్యం ప్రతిపక్షనేతలపై వ్యక్తిగత దూషణలకు దిగడంతో మంత్రిగా ప్రమోషన్ ఇచ్చారు. టీడీపీ నాయకులు ప్రయాణిస్తున్న కారును ధ్వంసం చేసిన వ్యక్తికి మాచర్ల మున్సిపల్ ఛైర్మన్‌గా పదోన్నతి కల్పించారు. నాలుగేళ్లలో ప్రతిపక్షాలకు చెందిన 72మంది కార్యకర్తలను అత్యంత కిరాతకంగా హత్య చేశారు. వేలాది మంది నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై 250కు పైగా అక్రమ కేసులు నమోదు చేసి కస్టోడియల్ టార్చర్‌కు పాల్పడ్డారు. లోకేష్ పై అక్రమంగా 20 కేసులు నమోదు చేశారు. వివేకా హత్య కేసు దర్యాప్తును అడ్డుకుంటూ సీబీఐ అధికారుల పైన కేసులు పెట్టారు. పోలీసులే హంతకులకు రక్షణగా ఉంటూ వారిని కాపాడుతున్నారని సాక్షాత్తూ సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చేయడం ఈ సందర్భంలో గుర్తుచేసుకోవాలి. అమెరికా డిపార్ట్ మెంట్ ఆఫ్ స్టేట్ 2021-22 సంవత్సరాల్లో ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన నివేదిక విడుదల చేసింది. ఏయే దేశాల్లో మానవ హక్కులు ఉల్లంఘిస్తున్నారో అనే అంశంపై ప్రతి ఏడాది ఒక నివేదికను విడుదల చేస్తుంది. దేశంలో మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన అనేక ఆసక్తికరమైన అంశాలను వెల్లడించింది. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ లో ఎలాంటి పాలన ఉంది? ప్రజల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ఎలా హరిస్తున్నారనే అంశాలను ఈ నివేదికలో ప్రత్యేకంగా పొందుపర్చారు. పాలకపక్షం పోలీసు వ్యవస్థను ఎలా దుర్వినియోగం చేస్తున్నదీ, వారి ద్వారా ప్రతిపక్షాలను, ప్రశ్నించే వారిని, మీడియాను ఎలాంటి ఇబ్బందుల కు గురిచేస్తున్నారన్నది ఇందులో ప్రస్తావించారు. ముఖ్యంగా దళితులు, మహిళలపై జరుగుతున్న దాడులు పొందు పర్చారు. ప్రభుత్వ వైఫల్యాలను మీడియా ప్రశ్నించకుండా చేసేందుకు జీవో నెం.2430 తెచ్చారు. వాస్తవాలను ప్రజలకు తెలియపరచడం కూడా తప్పే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. సాక్షి పత్రికలో అడ్డగోలుగా పచ్చి అబద్ధాలు రాస్తున్నారు. ఇతర పత్రికల్లో నిజాలు రాస్తే కక్షసాధింపులకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ప్రశ్నిస్తున్నారనే అక్కసుతో జీవో నెం.1 తెచ్చి ప్రజలు, ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. శాంతి భద్రతలను అదుపుచేయడంపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలి. పోలీసులు అధికార పక్షానికి దాసోహం మాని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి. పాలకపక్షం చేతిలో పోలీసు వ్యవస్థ కీలుబొమ్మగా మారరాదు. ఈ రాజకీయ చదరంగంలో పోలీసులు పావులుగా మారితే ప్రజాస్వామ్యానికి మనుగడ ఉండదు. కాబట్టి చిత్తశుద్ధితో శాంతిభద్రతలను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వరద బాధితులకు పట్టెడన్నం పెట్టలేరా?

- వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే నిమ్మల



పాలకొల్లు (చైతన్యరథం): వరద బాధితులకు కడుపునిండా ఆహారం పెట్టలేని దౌర్భాగ్య ప్రభుత్వం ఇది అని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడు మండి పడ్డారు. వరద బాధితుల పరామర్శకు మించి ముఖ్యమంత్రికి పెద్ద పని ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లా చాకలిపాలెం సమీపంలోని పాలకొల్లు నియోజక వర్గంలో వరదల కారణంగా జలదిగ్బంధంలో చిక్కుకున్న కానకాయ లంక గ్రామాన్ని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పడవలో వెళ్లి సందర్శిం చారు. వరద బాధితులను పరామర్శించిన ఆయన బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికా రంలోకి రాగానే చాకలిపాలెం ఏటి గట్టు నుంచి కనకాయలంక వరకు గోదావరి నది పాయపై ఫ్లై ఓవర్ నిర్మిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. సీఎ జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి రాజ ప్రసాదంలో కూర్చుని మాఫియా డబ్బులు లెక్కించుకుంటున్నారని.. అ కారణం గా ఆయన వరద బాధితులను పరామర్శించడంలేదని ఎమ్మెల్యే రామానాయుడు ఎద్దేవా చేశారు. వరదలో ఇళ్లు మునిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఏ మూల నుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అనే భయాందోళనలో కొట్టుమిట్టాడుతున్నారని పేర్కొన్నారు. రోజుల కొద్దీ ఆహారం లేక పస్తులు ఉంటున్నా ఈ ప్రభుత్వానికి పట్టదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.

# రైతుయాత్రపై ఉక్కుపాదం



అమరావతి (చైతన్యరథం) : నల్లమడ రైతు సంఘం యాత్రపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఎక్కడిక్కడ అడ్డుకుని అరెస్టులు చేశారు. గుంటూరు ఛానల్ పొడిగింపునకు నిధులు మంజూరు చేయాలంటూ నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు చేపట్టిన యాత్రను పోలీసులు మంగళవారం ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలనే డిమాండ్‌పై దశాబ్దాలుగా నల్లమడ రైతు సంఘం పోరాడుతోంది. ఈ క్రమంలో ఛానల్ పొడిగింపునకు నిధుల నిధుల

**ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు, తనిఖీలు**
**నల్లమడ రైతు సంఘం యాత్రను అడ్డుకున్న పోలీసులు**
**గుంటూరు ఛానల్ పొడిగింపునకు నిధుల కోసం సీఎంను కలిసే యత్నం**

విడుదల కోసం సీఎం జగన్‌ను కలవాలని రైతులు నిర్ణయించుకున్నారు. ఆ మేరకు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి పెదనందిపాడు నుండి యాత్రగా బయలుదేరాలని తలపెట్టారు. అయితే ఈ యాత్రకు బయలుదేరిన రైతులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. పెదనందిపాడులో రైతుయాత్ర అడ్డుకునేందుకు పోలీసులు భారీగా మోహరించారు. రైతుల పిలుపుతో సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లే మార్గంలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ముందస్తుగా రైతు సంఘ నాయకులకు నోటీసులు ఇచ్చిన పోలీసులు వారిని ఎక్కడికక్కడ గృహనిర్బంధం చేశారు. వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలో పోలీసు చెక్‌పోస్టు ఏర్పాటు చేసి ఆటోలు, ఆర్టీసీ బస్సులు, లారీలు దేన్నీ వదలకుండా తనిఖీ చేశారు. పెదనందిపాడు, నాగులపాడు, వరగాని, ప్రత్తిపాడు, ఏటుకూరు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. రైతులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని పెదనందిపాడు పోలీసు స్టేషన్‌కు తరలించారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగిస్తే అదనంగా మరో 50 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంది. ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు, పర్చూరు మండలాల రైతులకు ప్రయోజనం చేకూరుతుంది.



## మణిపూర్ ఘటనలో దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి

- క్రైస్తవులపై జరుగుచున్న దాడులకు నిరసనగా శాంతి ర్యాలీ
- టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): మణి పూర్ క్రైస్తవులపై జరు గుచున్న దాడులకు నిరసనగా జగ్గయ్యపేట పట్టణ, నియోజకవర్గ ఐక్య పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో ఎస్.జి.ఎస్ కాలేజీ వద్ద నుండి జగ్గయ్యపేట తాసిల్దార్ వారి కార్యాలయం వరకు క్రైస్తవులు ఏర్పాటుచేసిన శాంతి ర్యాలీలో పాల్గొని టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ..మణిపూర్ రాష్ట్రంలో జరిగిన సంఘటన మహిళలను వివస్త్రను చేసి వీధులలో ఊరేగించడం బాధాకరం, విచారకర మన్నారు. సమాజంలో స్త్రీలపై అమర్యాదగా ప్రవర్తించే వారిపై, స్త్రీలపై అత్యాచా రాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. మణిపూర్ దుస్సంఘటనకు బాధ్యులపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలను నగ్నంగా వేధించిన వారిపై సుప్రీంకోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో మాదుగుల సురేష్, గద్దం హుస్సేన్ (ఏసుబాబు), మారేపల్లి శౌరి, కటికల అనిల్, మల్లెల కొండ, కర్ల జోజి, కావేటి కోటి, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణలో పాల్గొన్న టీఎన్ టీయూసీ ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్



విజయవాడ (చైతన్యరథం): విజయ వాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 64వ డివిజన్‌లో గత పది రోజులుగా జరుగుతున్న ఓటర్ వెరిఫికే షన్ కార్యక్రమంలో బిఎల్ఓ. గంటయ్యతో కలిసి టీఎన్ టీయూసీ ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ పాల్గొన్నారు. 64,106వ పోలింగ్ బూత్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న పరుచూరి ప్రసాద్ ఇంటింటికి వెళ్లి ఓటర్ జాబితా సవరణలో బిఎల్ఓలు నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటను నమోదు చేయించుకోవాలి, ఓటు అనేది సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని పరుచూరి ప్రసాద్ కోరారు.

## ఇంటింటికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు



మదనపల్లె (చైతన్యరథం) : నియోజకవర్గం, మదనపల్లె పట్టణం 8వ వార్డు మరియు 9వ వార్డు నందు మహాశక్తి చైతన్య రథయాత్ర నిర్వహించి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను అందులోను ముఖ్యంగా మహిళలకు ప్రాముఖ్యతనిస్తూ ప్రవేశపెట్టిన ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం, ఉచిత బస్సు, పూర్ టు రిచ్, ఇంటింటి కి మంచి నీరు, బీసీలకు రక్షణ చట్టం, అన్నదాత పథకం వంటి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, చైతన్య పరుస్తూ మహాశక్తి చైతన్య రథయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జోలేపాలెం భవాని ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి, రాధ, మైథిలి, విజయమ్మ, ఉషా రాణి, ప్రమీల, లక్ష్మమ్మ, 8వ వార్డు అధ్యక్షులు రాటకొండ సోమశేఖర్, 9వ వార్డు అధ్యక్షులు బాబు నాయుడు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాజ్ భాష, నిస్సార్ అహ్మద్, డిష్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళాసాధికారత టీడీపీతోనే సాధ్యం

- ఎన్నికల ముందు చెప్పిన మాటలు అధికారంలోకి రాగానే విస్మరించిన జగన్
- ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతున్న మహిళలు
- మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ/కంచికచర్ల (చైతన్యరథం) : నందిగామ పట్టణం కాకాని నగర్ నందు సోమవారం నాడు సాయంత్రం మహాశక్తి వాహనాన్ని పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా మహిళ నేతలతో కలిసి జెండా ఊపి ప్రారంభించి కంచికచర్ల మండలం పరిటాల గ్రామము నందు "మహాశక్తి" కార్యక్రమములో భాగంగా నారా చంద్రబాబునాయుడుని మరల ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసుకుంటే మహిళలకు కలుగు ప్రయోజనాలను తెదేపా మహిళ నేతలు, తెదేపా నేతలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచి మహిళలకు పథకాలను మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వివరించారు. ఆమె మాట్లాడుతూ.. మహిళల సంక్షేమానికి కృషి చేస్తానని ఎన్నికల ముందు చెప్పిన జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయలేకపోయాడు.మహిళలను సభల్లో అక్క చెల్లెమ్మలు అంటూ పిలుస్తునే వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాల్లో చిన్న పాటి కారణాలు చూపించి తొలగిస్తున్నారు. కరెంట్ బిల్లు, ఇంటి పన్ను ఎక్కువ చెల్లించారనే కారణాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను దూరం చేస్తున్నాడు. అమ్మఒడి పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15వేలు సంవత్సరానికి జమ చేస్తానని చెప్పిన జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటిలోని ఒక విద్యార్థికే రూ.13 వేలు ఇసున్నాడు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలోని 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది.'తల్లికి వందనం' పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15,000లు అందించేలా తెలుగుదేశం హామీ ఇస్తున్నట్లు చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

"దీపం" పథకం కింద ప్రతి కుటుంబానికి ఏదాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించారు. "ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా స్థానిక బస్సుల్లో మహిళలందరికీ టికెట్టులేని ప్రయాణ సౌకర్యం కలిగించడం జరుగుతుంది. ఇవే కాకుండా మహిళ సాధికారత సాధించడానికి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తారని తెలియజేసారు.

## ఓటమి భయంతోనే దొంగ ఓట్లు సృష్టిస్తున్న ద్వారంపూడి

- అధికారులు అధికారపార్టీకి కొమ్ము కాస్తూ దొంగ ఓట్ల చిత్రీకరణకు సహకరిస్తున్నారు
- మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



కాకినాడ (చైతన్యరథం) : ఓటమి భయంతోనే కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని దొంగ ఓట్లు సృష్టిస్తున్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో విమర్శించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటర్ వెరిఫికేషన్ కాకినాడ నగరంలో నిష్పక్షపాతంగా నిర్వహించడం లేదని, అధికారులు అధికార పార్టీకి కొమ్ము కాస్తూ దొంగ ఓట్లు చిత్రీకరణకు సహకరిస్తున్నారని, ఉదాహరణకు బూత్ నెంబర్ 56 ప్రతాప్ నగర్, ఓలేటి వారి వీధి నందు డోర్ నెం. 8-15-22 లో 32 ఓట్లు, డోర్ నెం. 8-15-23లో 11 ఓట్లు సృష్టించారని, అదే విధంగా కాకినాడ నగరంలో ఉన్న ఖాళీ స్థలాలపై కూడా డోర్ నెంబర్లు సృష్టించి ఓట్లు నమోదు చేశారని, ఉపాధి పనుల నిమిత్తం కాకినాడ పోర్టుకు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన పోర్ట్ కార్మికులు కూడా కాకినాడ నగరంలో ఓట్లు నమోదు చేశారని, దొంగ ఓట్లు, డెత్ ఓట్లపై బిఎల్వోలుకు తెలుగుదేశం పార్టీ బి.ఎల్.ఏ.లు ఫిర్యాదు చేస్తున్న అధికారుల ఒత్తిడితో బిఎల్ఓలు ఫిర్యాదులు స్వీకరించడం లేదని, ఓటర్ వెరిఫికేషన్ పై అన్ని రాజకీయ పార్టీలకు వీక్లీ రిపోర్ట్స్ అందజేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ పేర్కొన్నా, కాకినాడ నగరంలో ఇప్పటివరకు ఏటువంటి రిపోర్ట్స్ రాజకీయ పార్టీలకు అందజేయడం జరగలేదని, కాకినాడ సిటీ నియోజకవర్గానికి కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఉండగా ఓటర్ వెరిఫికేషన్ పై ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమావేశాలు నిర్వహించకుండా ఆ స్థానంలో కాకినాడ కార్పొరేషన్ అదనపు కమిషనర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తూ అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నాడని, మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ నాగ నరసింహారావుపై గతంలో అనేక అవినీతి ఆరోపణలు వెలువడ్డాయని, కాకినాడ నగరంలో జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ అవకతవకలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇకనైనా అధికారులు నిష్పక్షపాతంగా ఓటర్ వెరిఫికేషన్ నిర్వహించి దొంగ ఓట్లను, డెత్ ఓట్లను తొలగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, పలివల రవి అనంత కుమార్, ఓమ్మి బాలాజీ, పసుపులేటి వెంకటేశ్వరరావు, చెన్నమశెట్టి గోవింద రాజు, తదితరులు పాల్గొన్నారు.

## శృంగవరపుకోటలో అన్న క్యాంటీన్ ఏర్పాట్ల పనులు పర్యవేక్షించిన కోళ్ల దంపతులు



శృంగవరపుకోట (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ అన్న క్యాంటిన్ ను వైసీపీ ప్రభుత్వం వచ్చాక తీసివేసింది. వీటిని మరల త్వరలో శృంగవరపుకోట నియోజకవర్గ పరిధి లో ఉన్న శృంగవరపుకోట మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదురు గా ఉన్న స్థలంలో అన్న క్యాంటిన్ కు సంబందించిన పనులను దగ్గరుండి శృంగ వరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మరియు తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్ శృంగవరపుకోట తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షములో పర్యవేక్షించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. శృంగవరపుకోట మండల కేంద్రంలో టీడీపీ కేడర్ ఆధ్వర్యంలో నిన్న జేసీబీతో అన్న క్యాంటిన్ ఏర్పాటు స్థలాన్ని చదును చేయడం, ఆ వెంటనే రాయిమట్టి (క్రషర్ బుగ్గి) వంటి పనులు జోరుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సూపర్ సిక్స్ పథకాలతో ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.1,22,000 లబ్ధి

మచిలీపట్నంలో ఇంటింటి ప్రచారం చేపట్టిన కొల్లు రవీంద్ర

మచిలిపట్నం (చైతన్యరథం): మహానాడు వేదికగా సూపర్ సిక్స్ పథకాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. మంగళవారం మచిలీపట్నం నియోజకవర్గంలోని బోర్రపోతుపాలెం పంచాయతీలో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాశక్తి పథకంలోని అంశాలను వివరించిన కరప్రతాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టాయన్నారు. టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని, టీడీపీ చేపట్టబోయే సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి 1,22,000 వేల రూపాయల లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోర్రపోతుపాలెం సర్పంచ్ గట్టె నాగ సుశీలమనీ, దేవరపల్లి అనిత, లక్ష్మీ, రమ్య, ప్రభావతి, సులోచన, మవులమ్మ మోదుగుమూడి దుర్గ, రూరల్ పార్టీ అధ్యక్షుడు కుంచె నాని, లంకె నారాయణ ప్రసాద్, తలారి సోమశేఖర్, గోపు సత్యనారాయణ, వన్నం సునీల్, కేపీ రామస్వామి, మట్ట చింతయ్య, కాగితా ఆదిశేషు, వన్నం పాండురంగారావు, గట్టె నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.



కాజులూరు మండలం అయితపూడి గ్రామంలో 7వ రోజు భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళంతో వైసీపీ పతనం ఖాయం

- కోవెలమూడి రవీంద్ర



పల్నాడు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి గుంటూరు జిల్లాలోకి ప్రవేశించిన సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి కోవెలమూడి రవీంద్ర అధ్వర్యంలో భారీఎత్తున ప్రజానీకంతో తరలి వెళ్లి వినుకొండ నియోజకవర్గం వద్ద లోకేష్‌కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ... జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించిన ఇప్పటివరకు 62 నియోజకవర్గాలలో 2200 పైన కిలోమీటర్లు విజయవంతంగా పూర్తి చేసుకొని, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఉమ్మడి గుంటూరు జిల్లాలోకి ప్రవేశించిన యువగళం పాదయాత్ర రెట్టించిన ఉత్సాహంతో గుంటూరు జిల్లాలో సాగుతుందన్నారు. యువగళం పాదయాత్రతో వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయమని, రాబోయే ఎన్నికలలో జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని వ్యాఖ్యానించారు.

## ఇంటింటికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న బొరగం శ్రీనివాసులు



పోలవరం (చైతన్యరథం): బుట్టాయగూడెం మండలం లక్ష్ముదు గూడెం పంచాయతీలోని కొమ్ముగూడెం, కంగాలవారి గూడెం, లక్ష్ముదుగూడెం, కుమ్మరగట్టు, బీసి కాలనీ, కృష్ణాపురం, ఎస్సీ కాలనీ, పైదావారిగూడెం, బూస రాజుపల్లి లో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మహాశక్తి చైతన్య యాత్ర కార్యక్రమంలో తెలుగుమహిళలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి మహిళలకు అందగా, భరోసాగా తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మ్యానిఫెస్టో లోని అంశాలను వివరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బొరగం మాట్లాడుతూ.. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో మహిళకు భద్రత కరువైందని, ఆర్థిక ఎదుగుదల లేదని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహిళలు ఎవరి మీద ఆధార పడకుండా వారంతట వారు ఆర్థికంగా ఎదిగేలా 18 నుండి 59 సంవత్సరాలు ఉన్న ప్రతి మహిళకు నెలకు 1500/- , తల్లికివందనం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి 15,000/- ఉచితంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించటం జరుగుతుందని, మహిళల రక్షణ కోసం అన్ని చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సొంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు దోమ్మేటి శంకర్, మండల ప్రధాన కార్యదర్శి గుండుబోయిన మురళీ కృష్ణ, ఏలూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యంత్రప్రగడ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ కొండూరులో మహాశక్తి ప్రచారం కార్యక్రమం

- ప్రారంభించిన మారేపల్లి సర్పంచ్ తాళ్లూరి నాగేశ్వరరావు



తిరువూరు (చైతన్యరథం): మహిళా శక్తి, మహాశక్తి ప్రచార కార్యక్రమాన్ని ఏ కొండూరు మండలం, మారేపల్లి గ్రామంలో తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జి శావల దేవదత్, మండల అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి, మారేపల్లి సర్పంచ్ తాళ్లూరి నాగేశ్వం రావు ప్రారంభించారు. తెలుగు మహిళా నాయకులతో కలిసి గ్రామ పంచాయతీలో ఓసి బజార్లో వున్న ప్రతి ఇంటికి వెళ్ళి కరపత్రాలు పంచుతూ మహాశక్తి పథకాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో భీమాల నాగేశ్వరరావు, నాదెళ్ల నాగమణి, బలుమూరి నాగ పద్మ, రామ కోటమ్మ, తెలుగు మహిళా అధ్యక్షురాలు మంగమ్మ, బర్మావతు సంగీత, భూక్యా రాణి, మల్లాది పుల్లయ్య, బలుమూరి రమేష్, మల్లాది దుర్గా రావు , యాత్ర విజయ్ రావు తెలుగు మహిళలు, తెలుగు యువత, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# యువగళం.. యువగర్జనను తలపిస్తోంది

- యువగళం పాదయాత్రలో పాల్గొని లోకేష్‌తో నడిచిన ప్రత్తిపాటి పుల్లారావు



పల్నాడు (చైతన్యరథం) : పల్నాడులో లోకేశ్‌బాబు పాదయాత్రకు అడుగడుగునా నీరాజనాలతో జనం బ్రహ్మరథం పడుతున్నారని.. వేలాదిగా తరలివచ్చిన యువత నినాదాలతో యువగళం.. యువ'గర్జన'ను తలపిస్తోందని మాజీమంత్రి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలోకి ప్రవేశించిన యువనేత లోకేశ్‌బాబు యువగళం పాదయాత్రకు ప్రత్తిపాటి ఘన స్వాగతం పలికారు. నూజండ్ల మండలం ముప్పరాజువారిపాలెం వద్ద ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలతో కలిసి లోకేశ్‌కు ప్రత్తిపాటి స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందజేసి లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. యువగళం పాదయాత్రకు చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ప్రత్తిపాటి ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ప్రత్తిపాటి ఏర్పాటు చేసిన 170 వాహనాల్లో పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీగా వెళ్లి యువనేతకు ఎదురేగి ఘనస్వాగతం పలికారు. పల్నాడు జిల్లాలోకి ప్రవేశించిన దగ్గర నుంచి ప్రత్తిపాటి లోకేశ్ వెంటే ఉండి పాదయాత్రలో నడిచారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు అడుగడుగునా అపూర్వ స్వాగతం లభిస్తోందని అన్నారు. తెలుగు తమ్ముళ్ల తోడుగా లోకేశ్ యువగళంతో పల్నాడు ప్రాంతం పులకించిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. దారి పొడవునా వివిధ వర్గాల ప్రజలు, దళితులు, రైతులు లోకేశ్‌బాబు వద్దకు వచ్చి తమ సమస్యలు చెప్పుకుంటున్నారని ప్రత్తిపాటి తెలిపారు. మరో 9 నెలల్లో రానున్న చంద్రన్న ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా కల్పిస్తూ లోకేశ్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో మహిళలు, యువత ఘనస్వాగతం పలుకుతున్నారని.. లోకేశ్‌ను ఆప్యాయంగా పలకరించేందుకు.. ఆయనతో సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని ప్రత్తిపాటి వెల్లడించారు. బాధితుల కష్టాలను సావధానంగా వింటూ భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

# మహిళామణుల స్థితిగతులను మార్చేందుకే భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు

- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు




ఆత్రేయపురం (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహిళామణుల స్థితిగతులను మార్చ డానికి ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథంలో భాగమైన మహాశక్తి పథకం ద్వారా రాష్ట్రంలో ఆత్రేయపురం గ్రామం ప్రథమ స్థానంలో నిలుస్తుందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జీ బండారు సత్యానంద రావు అన్నారు. మహిళలను మహా రాణులుగా చూడాలని చంద్రబాబు నాయుడు ఆలోచన ఆయన అందించిన మాహిళా ఆర్థికా భివృద్ధి ఆత్రేయపురం గ్రామంలో మహిళలలో వెల్లివిరిస్తుందని, తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం వస్తుందని సత్యానందరావు ధీమా వ్యక్తం చేసారు. డ్వాక్రా సంఘాల రూపకర్త చంద్రబాబు నాయుడుని ఆయన అందించిన స్ఫూర్తితోనే మహిళలు మరింత అభివృద్ధి చెందారని, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు మహిళలు వచ్చాయని ఆయన అన్నారు. దీనికి ఉదాహరణగా ఆత్రేయపుం గ్రామంలో అధికంగా మహిళలు పూతరేకుల తయారీలో ఆరితేరిన వారు...ఈ గ్రామంలో అధిక శాతం మహిళలు సంపద సృష్టిలో కష్టపడే వారే... ఆత్రేయపురం పూతరే కులకు ప్రపంచ ఖ్యాతి వచ్చిందంటే అఘనత అప్రాంత మహిళలదేనని కొనియాడారు. ప్రస్తుతం ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు నియంత్రిచలేకపోవడం ఇదివరకటి కంటే గ్రామ మహిళల చేసే వ్యాపారంలో ధరల భారంతో పెట్టుబడి ఎక్కువ అవుతుంది... వచ్చేలాభాలలో ఖర్చు ఎక్కవై కుటుంబ పోషణ భారమవుతుందని, టీడీపీ అధికారం లోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకాలను అమలుచేయడం ద్వారా గ్రామంలోని మహి ళలకు మరింత చేదోడుగా నిలుస్తుందని బండారు అన్నారు. మహాశక్తి పథకాల తోవచ్చే అర్థిక సహాయంతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసు కుంటూ...అదాయాన్ని పెంచు కుంటూ ఆత్రేయ పురం గ్రామ మహిళలు మహా రాణులు అవుతారని ఈ సందర్భంగా తెలియ జేసారు. పేదల కంట కన్నీరు తుడవడం కోసం, మహిళల జీవితాలలో మార్పు కోసం, మహిళల యొక్క తలరాతలు మార్చడం కోసం అందరూ కృషిచేసి వచ్చే ఎన్నికలలో తెలుగుదేశంపార్టీని గెలిపించు కోవాలని, సందేహంలేదు వచ్చేది మన ప్రభుత్వమేనని సత్యానందరావు ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణపై టీడీపీ బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి

నరసరావుపేట (చైతన్యరథం): ఓటర్ జాబితా సవరణపై బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని, సవరణ ప్రక్రియలో వాలంటీర్ల పాత్ర ఉండకూడదనే, అధికారపార్టీ ఒత్తిడి తెచ్చి ఓటర్ జాబితాలో అవకతవకలకు పాల్పడితే వెంటనే జిల్లా కలెక్టర్, పార్టీ కార్యాలయానికి, ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయలని మన్నవ మోహనకృష్ణ సూచించారు. మంగళవారం నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో క్లస్టర్, బూత్, యూనిట్



ఇన్‌ఛార్జ్‌ల సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబుతో కలిసి మోహన కృష్ణ పాల్గొన్నారు.

## బీసీల చావులపై జగన్‌రెడ్డి వికృత వ్యాఖ్యలు

- ఆవేదన చెప్పుకుంటే పెయిడ్ ఆర్టిస్టులు అంటారా?
- శ్రీశయన సామాజికవర్గ ఆత్మీయ సమావేశంలో వీరంకి వెంకట గురుమూర్తి

విజయవాడ (చైతన్యరథం): బీసీ బిడ్డ చావులను కూడా అవహేళన చేసే దిక్కుమాలిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని, నా బిడ్డను చంపేశారని ఓ తల్లి నారా లోకేష్‌కి చెప్పుకుంటే వారిని పెయిడ్ ఆర్టిస్టులు అంటూ అవమానిస్తారా అని టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి గురుమూర్తి నిలదీశారు. విజయవాడ లోని పున్నమ్మ తోటలో శ్రీశయన సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ పట్నాల వెంకటేష్ బాబు అధ్వర్యంలో నిర్వహించిన శ్రీశయన వర్గీయుల ఆత్మీయ సమా వేశంలో పాల్గొన్నారు.

బీసీ బిడ్డల మాన ప్రాణాలను తీస్తున్న దుర్మార్గులను శిక్షించకపోగా కాపాడుతూ రావడం సిగ్గుచేటు అన్నారు. బీసీ వర్గానికి చెందిన మంత్రులు ఎంపీ బీసీ కుటుంబాలను పెయిడ్ ఆర్టిస్టులు అనడానికి సిగ్గుందా? అమర్నాథ్‌గౌడ్‌ను పెట్రోల్ పోసి తగల బెట్టేస్తే... ఆ కుటుంబానికి కనీస భరోసా కల్పించ లేనందుకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సిగ్గుపడాల న్నారు. నాలుగేళ్లలో దాదాపు 60 మంది బీసీలను హత్య చేశారు. వేలాది మందిపై దాడులు దౌర్జన్యాలకు పాల్పడ్డారు. నోరెత్తి ప్రశ్నించలేని అధికార పార్టీలోని బీసీనేతలు అండగా నిలిచిన నారా లోకేష్ ను దూషించడం దారుణమన్నారు. జగన్‌రెడ్డి ఇలాంటి బీసీ విద్రోహ చర్యలను ప్రోత్సహిస్తున్న నీకు తగిన గుణపాఠం చెప్పేందుకు రాష్ట్రంలోని రెండున్నర కోట్ల బీసీ గొంతుకలు ఏకమవుతున్నాయని గురుమూర్తి వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో శ్రీశైన సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు తోలాపు దుర్గా మహేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంజం రాఘవేంద్ర, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు లోట్ల రామకృష్ణ బాబు, ఎన్టీఆర్ జిల్లా బీసీసెల్ అధ్యక్షులు కాకు మల్లికార్జున యాదవ్, బీసీ మహిళా విభాగం నాయకురాలు మెండి జ్యోతి, విజయవాడ నగర శ్రీశయన అధ్యక్షులు సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భారతి, వీరంకి కృష్ణ, వల్లూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## యువనేతకు తెలుగుయువత ఘన స్వాగతం



పల్నాడు (చైతన్యరథం) : యువనేత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాద యాత్ర ఉమ్మడి గుంటూరు జిల్లా లోని వినుకొండ నియో జక వర్గంలోకి నూజెండ్ల మండలం ముత్తరాజు వారి పాలెం వద్ద ప్రవేశించిన సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ముఖ్యనేతలతో కలిసి ఘన స్వాగతం పలికిన గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పుష్పగుచ్ఛం అందజేశారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కార్యకర్తలకు పల్లె రఘునాథ్ రెడ్డి సూచన



పుట్టపర్తి (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపును లక్ష్యంగా చేసుకుని అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, చంద్రబాబును మళ్లీ సీఎం చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎటువంటి బేధాభిప్రాయాలు లేకుండా పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడిసి మండల కేంద్రంలోని ఐటీఐ కాలేజీలో నిర్వహించిన సమావేశంలో రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఏ పార్టీ పిలుపు మేరకు చేపట్టే ప్రతి కార్యక్ర మాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా ఉపేక్షించేది లేదని, అందరినీ కలుపుకొని పోవాలని సూచించారు. చంద్రబాబు మహానాడు వేదిక రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని, టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ అని పల్లె రఘునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతలపూడిలో చింతమనేని మహాశక్తి కార్యక్రమం

- ఇంటింటికి కరపత్రాల పంపిణీ



దెందులూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ పుట్టిందే మహిళలు అభివృద్ధి సంక్షేమం కోసం అని, ఆస్తిలో సమాన హక్కు తో పాటు డ్వాక్రా సంఘాల ఏర్పాటు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనిని టీడీపీ రాష్ట్ర నేత దెందులూరు మాజీ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. మంగళవారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలో మండల టీడీపీ అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు... తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు మోతుకూరి నాని బాబులతో కలిసి టీడీపీ మహాశక్తి అనే కార్యక్రమంలో భాగంగా చల్ల చింతలపూడి గ్రామంలో చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. మండల పార్టీ కార్యదర్శి మాజీ వైస్ ఎంపీపీ నాగనబోయిన సత్యనారాయణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేమన రాము గౌడ్‌తో కలిసి చింతమనేని ప్రభాకర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చల్ల చింతలపూడి ఎంపీటీసీ సింహాద్రి పద్మావతి, మాజీ సర్పంచులు ముమ్మడి మోహన్ రావు, సింహాద్రి శ్రీమన్నారాయణలతో కలిసి మహాశక్తి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి మహాశక్తి కరపత్రాలను ఎన్నికల మేనిఫెస్టోలను గ్రామస్తులు వివరిస్తూ తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో తెలుపుతూ కరపత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

### లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తానన్నావు..

# నాలుగేళ్లలో ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చావా?

- వినేవాడు ఉంటే పేరూరు ప్రాజెక్టు కూడా నేనే కట్టానంటావ్
- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి పరిటాల సునీత స్ట్రాంగ్ కౌంటర్



రాప్తాడు (చైతన్యరథం) : తాము అధికారంలోకి వచ్చాక రాప్తాడు నియోజకవర్గంలో పిల్ల కాలువలు తవ్విస్తాం, లక్ష ఎకరాలకు నీరు అంది స్తామని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గొప్పలు చెప్పారని.. కానీ ఇప్పటివరకు ఒక్క కాలువైన తవ్వారా, ఒక్క ఎకరాకైనా అదనంగా నీరు ఇచ్చారా అని మాజీ మంత్రి పరిటాల సునీత నిలదీశారు. ఈనెల 3వ తేదీన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆత్మకూరు మండలంలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఆమె పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి రాప్తాడు నియోజకవర్గానికి చెందిన మండల కన్వీనర్లు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తీరు చూస్తుంటే వినేవాడు ఉంటే పేరూరు ప్రాజెక్టు కూడా నేనే కట్టానని చెప్తారని అన్నారు. పేరూరు ప్రాజెక్టుకు 10 కోట్లతో నీరు తెస్తానని చెప్పి ప్రగల్భాలు పలికారని... అందుకోసం కాలువలు కూడా తొవ్వించారని ఇప్పుడు ఆ కాలువలు ఏమయ్యాయో ఒకసారి ప్రకాష్ రెడ్డి వెళ్లి చూడొచ్చన్నారు. కోట్ల రూపాయలు వంకల పాలు చేసిన ఘనత ప్రకాష్ రెడ్డికే దక్కుతుందన్నారు. వర్షాధారంగా నీరు వస్తే అది నేనే తెచ్చానని చెప్పుకొని గ్లోబెల్ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. మేము శాశ్వత ప్రాతిపదికన నియోజకవర్గానికి నిలిచిపోయేలా ప్రాజెక్టులు నిర్మించాలని భావించామని అందుకే 803 కోట్ల రూపాయలు నిధులు కూడా మంజూరు చేయించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులు కూడా మొదలు పెట్టామని అయితే దురదృష్టవశాత్తు అధికారం పోవడంతో మీరు వచ్చారన్నారు. నియోజకవర్గంలో పిల్ల కాలువలు తవ్విస్తాం, లక్ష ఎకరాలకు నీరు అందించి సస్యశ్యామలం చేస్తామని చెబుతున్నారని నాలుగున్నర సంవత్సరాలు పూర్తయిన మీరు ఒక్క ఎకరానికైనా అదనంగా నీరు ఇచ్చారా అని నిలదీశారు.

**అధినేత పర్యటనలో స్వల్ప మార్పులు**

చంద్రబాబు పర్యటనలో కొన్ని మార్పులు చోటు చేసుకున్నట్లు సునీత వివరించారు. మొదట ఎంవైఆర్ కళ్యాణమండపం నుంచి ఆత్మకూరు మండలంలోని సింగనగుట్ట రెండవ పంప్ హౌస్‌ను, అసంపూర్తిగా ఉన్న కాలువను పరిశీలించి.. అక్కడి నుంచి ఆత్మకూరులో రైతులు, ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. అయితే ఈ పర్యటనలో కొన్ని మార్పులు చేసినట్లు సునీత తెలిపారు. ఎంవైఆర్ కళ్యాణమండపం నుంచి ఉదయం ఆత్మకూరు సమీపంలోని సింగనగుట్ట దగ్గర పంప్ హౌస్ నిర్మాణ పనులను... అలాగే కాలువ అర్ధాంతరంగా నిలిపివేయడాన్ని చంద్రబాబు పరిశీలిస్తారన్నారు. ఆ తర్వాత అక్కడే రైతులతో, భూములు ఇచ్చిన నిర్వాసితులతో సమావేశం అవుతారని చెప్పారు. అక్కడి నుంచి నేరుగా కియా, గొల్లపల్లి రిజర్వాయర్‌ను సందర్శించేందుకు వెళ్తారని వివరించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఎలాంటి సభ ఉండదని చెప్పారు. ఈ పర్యటనలో టీడీపీ శ్రేణులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సునీత పిలుపునిచ్చారు.

# మహిళలను మోసం చేసిన వైస్సార్సీపీ ప్రభుత్వం

- మాజీమంత్రి గొల్లపల్లి



మల్కిపురం (చైతన్యరథం): వైస్సార్సీపీ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. మట్టపర్రు గ్రామంలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజిమమత్రి గొల్లపల్లి మాట్లాడుతూ ఎన్నికల ముందు మహిళలు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని అన్నారు. అమ్మ ఒడి చదువుకునే బిడ్డలందరికి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఒక బిడ్డకు మాత్రమే పరిమితం చేసిందని అన్నారు. మూడు వేల రూపాయలు ఫెంక్షన్ ఇస్తానని మోసం చేసిందని, మద్యపాన నిషేధం చేస్తానని మోసం చేసిందని, పెళ్లి కనుక ఇస్తానని మోసం చేసిందని, నిత్యావసర వస్తువులు, కరెంట్ బిల్లులు, గ్యాస్, పెట్రోల్ ధరలు, ఆర్ టీ సి టిక్కెట్ ధరలు విపరీతంగా పెంచేసిమోసం చేసిందని, మహిళల పై జరుగుతున్న దాడులను అదుపు చెయ్యటానికి దిశా చట్టం తెస్తానని చెప్పి మోసం చేసిందని, 45 సంవత్సరాలకె యస్ సి, యస్ టి, బి సి మహిళలకు ఫెంక్షన్ ఇస్తానని చెప్పి మోసం చేసిందని, మహాశక్తి పేరుతో చంద్రబాబు నాయుడు మహిళలను ఆర్థిక అభివృద్ధి దిశగా నడిపించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడలి దుర్గాదేవి రాజేష్, కనుమూరి వెంకట సత్య నర్సింహరాజు, కడలి నాగేశ్వరావు, బొలిశెట్టి అప్పారావు, రామేశ్వరపు ప్రభాకరరావు, మంగెన భూదేవి, బందెల పద్మ, కాండ్రేగుల భవాని లావణ్య, కందికట్ల నిర్మల, మట్టపర్తి లక్ష్మి, కేతా వెంకటలక్ష్మి, బొక్కా వృద్వి, గుబ్బల విక్రమ్, మంతెన నర్సింహమూర్తి రాజు, నేరేడుమిల్లి కృష్ణాపతిరావు, సత్యనారాయణ, బొక్కా గోవింద్, అల్లూరి మోహన్ రాజు, బోళ్ల వెంకట రమణ, కాండ్రేగుల రాము, పితాని సూరిబాబు, కాండ్రేగుల స్వామి జ్ కడలి నారాయణమూర్తి, గొటిపాటి రాజు, వలవల శేఖర్, గుడాల విశ్వనాథం, నేరేడుమిల్లి సంపదకుమార్, చెవ్వాకుల వెంకటరత్నం, చెల్లింగి జనకిరామయ్య, సోమిశెట్టి ప్రకాష్, యల్లమిల్లి లక్ష్మణరావు, ముగ్గ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా వెనిగండ్ల రాము

- వ్యవసాయానికి కావాల్సిన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం
- రైతులు అభ్యర్థన మేరకు పాలకొడు డ్రైన్ 2కి.మీ పూడిక తీసేందుకు ప్రొక్లేన్ ఏర్పాటు



గుడివాడ (చైతన్యరథం): వ్యవసాయానికి కావాల్సిన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యంగా నియోజక వర్గంలోని సాగునీటి కాలువల దుస్థితి దారుణంగా మారిందని కనీసం కాలువల్లో పూడిక తీసే పరిస్థితుల్లో వైసీపీ నాయకులు ఉండటం బాధాకర మని నియోజకవర్గ టీడీపీ నేత వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. మంగళవారం నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ కార్యాలయంలో రాము రైతు సమస్యలపై చర్చించారు. రానున్న రోజుల్లో రైతులతో కలిసి రైతు హక్కులకై పోరాటం చేస్తామ న్నారు. అనంతరం నియోజకవర్గంలోని గుడ్లవల్లే రు మండలం అంగ్గలూరు, దెంటుకురు, గ్రామాలలో వెనిగండ్ల రాము పర్యటించారు. పాలకొడు డ్రైన్, రైతులతో కలిసి సాగునీటి కాలువలను పరిశీలించారు. గడిచిన నాలుగేళ్లుగా కాలువలు కూడిక తీయకపోవడమే నేటి ముంపుకు కారణమని రైతులు రాము దృష్టికి తీసుకొచ్చారు. సాగునీటి కాలువలను ప్రభుత్వం గాలికొదిలేయడంతో మురికి కూపంలా మారడం తో పాటు, గుర్రపు డెక్క పెరిగిపోయి నీటి పారుదలకు అటంకంగా మారాయన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన రాము... తన సొంత నిధులతో ప్రోక్లేన్ ఏర్పాటు చేశారు. గత సీజన్‌లో అకాల వర్షాల కారణంగా కౌలురైతులు పూర్తిగా దెబ్బతిన్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యమే రైతులు నష్టపోవడానికి కారణమని రాము మండిపడ్డారు. రైతులకు అండగా ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తన పోరాటానికి రైతు లు, ప్రజలు మద్దతు ఇవ్వాలని రాము కోరారు. ప్రభుత్వంతో పోరాడి నష్టపోయిన రైతులకు లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## జగన్ హయాంలో పేదవాడి పూటగడవని పరిస్థితి

- విజయవాడలో బొండా ఉమా ఆధ్వర్యంలో 1000 కేజీల టమాటాల పంపిణీ



విజయవాడ (చైతన్యరథం): పెరిగిన కూరగాయాలు, నిత్యవసరల ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మంగళవారం విజయవాడలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విజయవాడ 63వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బత్తుల కొండ నేతృత్వంలో 500 మందికి టమాటాలు ఉచితంగా పంపిణీ చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం టమాటా ధర రూ.200లకు చేరుకోవడంతో ప్రజలు కొనలేని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం సబ్సిడీ ద్వారా టమాటాలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం బొండా ఉమా మాట్లాడుతూ... వైసీపీ హయాంలో ప్రజలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురైయ్యారని, నిత్యవసరాలు, కూరగాయాలు ధరలు పెరిగిపోవడంతో పేదవాడికి కనీసం పూట గడవని పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఈ దుర్భర పరిస్థితిపై సీఎం జగన్ కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోయినా 500 మంది పేదలకు సుమారు 1000 కేజీల టమాటాను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, మాజీ కార్పొరేటర్ పైడి తులసి, లబ్బా వైకుంఠం, పైడి శ్రీను,కోలా శ్రీను తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో కురుస్తున్న వర్షాలు... పొంగి పొర్లుతున్న వాగులు

కల్వర్టు కొట్టుకుపోవడంతో ఇబ్బందులు పడుతున్న గిరిజన ప్రాంత వాసులు



అల్లూరి సీతారామరాజు జిల్లా (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి పొర్లుతున్నాయి. చాలాచోట్ల గిరిజన ప్రాంతంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండ వాగులు పొంగు తున్నాయి. అత్యధికంగా జి మాడుగుల మండలంలో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. బోయితలి - ఇంజరి వెళ్లే మార్గంలో కల్వర్టు కొట్టుకుపోయింది. ఒడిశా నుంచి వైపు రాకపోకలు నిలిచిపోయాయి. కల్వర్టు కొట్టుకుపోవడంతో ద్విచక్రవాహన దారులు అతికష్టం మీద వాగు దాటుతున్నారు. నీటి ప్రవాహం తక్కువగా ఉన్నప్పుడు అతి కష్టం మీద బండి వాగులోకి దించి సాహసంగా యువకులు తరలిస్తున్నారు. కొన్నిసార్లు జారిపో యి గాయాల పాలవుతున్నారు. వెంటనే పూర్తిస్థాయి స్థాయి కల్వర్ట్ నిర్మించి రాకపోకలు పునరుద్ధిం చాలని గిరిజనులు కోరుతున్నారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. గిరిజనులు ఇబ్బం దులు పడుతున్నారు. రంపచోడవరం మండలం సీతపల్లి వాగు, మారేడుమిల్లి మండ లం బొడ్లంక వాగులు ఉధృ తంగా ప్రవహిస్తున్నాయి. బొడ్లంక వాగు గుర్తెదుర్తె వెళ్లే ప్రధాన రహదారిలో ఉండడంతో ఆయాప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ వాహనాలను స్థానికులతో ఒడ్డు దాటిస్తున్నారు. మహిళలు, చిరుద్యో గులు, వాహనదారులు వాగులు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



### అరాచక శక్తులుగా మారుతున్న

# వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలి

- మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు,హత్యలకు పాల్పడటం దుర్మార్గం
- వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదు
- నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మోహనకృష్ణ సంఘీభావం



పల్నాడు (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం నియమించిన గ్రామ, వార్డు వాలంటీర్లలో కొంతమంది అరాచక శక్తులుగా మారి అనునిత్యం అకృత్యాలకు పాల్పడు తున్నారని, ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలు నిర్వహిస్తున్నామనే ముసుగులో మహిళలతో అసభ్యంగా ప్రవర్తిం చడం దారుణమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పల్నాడు జిల్లా వినుకొండలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మోహనకృష్ణ తన సంఘీభావం తెలిపి మీడియాతో మాట్లాడారు. గ్రామాల్లో, పట్టణాల్లో కొందరు వాలంటీర్ల అరాచకానికి, ఆగడాలకు అంతు లేకుండా పోయిందని, మహిళలపై లైంగిక వేధిం పులు, అత్యాచారాలకు పాల్పడటం, ఇసుక అక్రమ రవాణా, వృద్ధుల పింఛన్ల సొమ్ము కాజేయడం, అక్రమ మద్యం తరలించడం, పింఛను మామూళ్ళ వసూలు చెయ్యడం, ఖాళీగా ఉన్న స్థలాలు అక్రమించడం, పింఛను ఇవ్వలేదని ప్రశ్నించిన వారిపై దాడులు చెయ్యడం పరిపాటిగా మారిపోయిందన్నారు. ఇటీవల ఓ వాలంటీర్ నమ్మకంగా ఉంటూ విశాఖలో మహిళను కడతేర్చడం వంటి దారుణాలు చూశామన్నారు. అప్పగించిన బాధ్యతల నిర్వహణకే పరిమితం కావాల్సినవారు... అధికారపార్టీ నాయకుల ప్రలోభాలు, ఒత్తిళ్లకు తలొగ్గి వ్యవహరించడం బాధాకరమన్నారు. వాలంటీర్ వ్యవస్థ, సచివాలయం వ్యవస్థ, గృహ సారధులు, వార్డు కన్వీనర్లు లాంటి వ్యక్తుల సమూహం గ్రామాలలో, పంచాయతీలలో లేని అధికారాలను అనుభవిస్తూ, అనేక అవకతవకలతో పాటు, పౌరుల రహస్య వ్యక్తిగత సమాచారాలను సేకరించడంలో నిమగ్నమైపోయారని ఇది ముమ్మాటికి రాజ్యాంగ విరుద్ధమన్నారు. వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదని, ఎవరైతే వాలంటీర్లు పంచాయతీరాజ్ వ్యవస్థకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారో వారిపై భవిష్యత్తులో తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వాలంటీర్లలో నిజాయితీగా పనిచేసే వారిని గుర్తించి పంచాయతీలకు అనుసంధానం చేస్తామని ఇప్పటికే లోకేష్ ప్రకటించారని మోహనకృష్ణ స్పష్టం చేశారు. చట్టబద్ధత లేని, జవాబుదారీతనంలేని వ్యక్తులకు ప్రభుత్వ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక తదితర అనేక ప్రభుత్వ బాధ్యతలు అంతా తామై గ్రామాలలో పార్టీ ప్రతినిధులుగా స్థానిక నాయకత్వంలో కొనసాగుతున్న వాలంటీర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దేందుకే ప్రత్యేక పథకాలు

- నూజివీడులో ఇంటింటి ప్రచారం చేపట్టిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



నూజివీడు (చైతన్యరథం): స్త్రీల అభ్యున్నతికి ఆర్థికంగా బలోపేతం చేయడం అవసరమని, సహకార సంఘాలుగా ఏర్పాటు చేసిన చంద్రబాబును తిరిగే అధికారంలోకి రాగానే మహిళలను మహాశక్తిగా తీర్చిదిద్దేందుకు అనేక పథకాలను మినీ మేనిఫెస్టోలో రూపొందించాలని నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు పట్టణంలోని రెండవ వార్డులో మహాశక్తి ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తెలుగు మహిళల అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముద్దరబోయిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళలను జగన్ రెడ్డి వంచించినట్టుగా ఏ ప్రభుత్వం అందించలేదన్నారు. మద్య నిషేధం అమలు చేస్తానన్న జగన్‌రెడ్డి... మద్యం రేట్లను పెంచి వైన్ షాపులను రెట్టింపు చేసి రాష్ట్ర ప్రజలను దోచుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కేవలం మద్యం మీద వచ్చే ఆదాయం అప్పులతోనే నడుపుతున్నాడా అని అనుమానం కలుగుతోందన్నారు. ఇక చదువుకుంటున్న ప్రతి చిన్నారికి అమ్మఒడి ఇస్తానన్న జగన్‌రెడ్డి మరొకరి విద్యను ప్రశ్నార్థకం చేశారని అన్నారు. తల్లలకు అమ్మఒడిలో జగన్ రెడ్డి చేసిన ద్రోహాన్ని దృష్టిలో పెట్టుకొని తల్లికి వందనం కార్యక్రమం టీడీపీ తీసుకురావడం జరిగిందన్నారు. మహానాడు వేదికగా రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు నూతక్కి వేణుగోపాలరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

- నందిగామలో మహాశక్తి కార్యక్రమంపై ఇంటింటి ప్రచారం



నందిగామ (చైతన్యం): మహిళా సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని, మహాశక్తి పథకాలు మహిళా అభ్యున్నతికి ఎంతో తోడ్పాటు అందిస్తాయని నందిగామ నియోజకవర్గ తెలుగు మహిళలు వెల్లడిం చారు. మంగళవారం నందిగామ పట్టణం 17వ వార్డులో మహాశక్తి కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, రాష్ట్రంలో మహిళ లపై నిత్యం దాడులు, అత్యాచారాలు జరుగు తుంటే హోంమంత్రి, మహిళా కమీషనర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికిన వాటి మూలాలు ఏపీలోని ఉండటం బాధాకరమని, నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశమైందన్నారు. రాష్ట్రానికి పూర్వవైభవం రావాలంటే చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలపై వర్మ ఇంటింటి ప్రచారం

- కరప్రతాలు పంపిణీ...
- మహాశక్తి పై మహిళలకు అవగాహన

పిఠాపురం (చైతన్యరథం) : టీడీపీ మహానాడులో రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగు తోందని, టీడీపీతోనే రాష్ట్రానికి భవిష్యత్తు గ్యారెంటీ అని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎన్.వీ.ఎస్.ఎన్ వర్మ వ్యాఖ్యానించారు. మంగళవారం మన ఇంటికి మన వర్మ - అశీర్వదిద్దాం- నియోజకవర్గ పాదయాత్ర, మహాశక్తి కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. మహాశక్తి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఆర్థిక ప్రయోజనంతో పాటు సామాజిక భద్రత కల్పించడం జరుగుతోంద



న్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15000 ఇస్తామన్నారు. ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500 ఆర్థిక ప్రయోజనం, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలెండర్లు ఇస్తామని తెలిపారు. రూరల్ ప్రాంతాల్లోని మహిళలకు కోసం ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని వర్మ వివరించారు. అనంతరం టీడీపీ ప్రభుత్వంలో నియోజకవర్గం వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో నియోజకవర్గం పూర్తిగా అధ్వానంగా మారిందని, పారిశుద్ధ్యం లోపించడంతో ప్రజలు రోగాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల దుర్భర పరిస్థితిపై అధికారులకు మొరపెట్టుకున్నా వినిపించుకున్న నాథుడే కరువైయ్యాడని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు ప్రజల బాధలు పట్టడం లేదని, ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తానని వర్మ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డం భాస్కరరావు, కోరుప్రోలు శ్రీను, వార్డు నాయకులు నల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతిని కలుసుకోనున్న ఇండియా కూటమి




న్యూఢిల్లీ : విపక్ష నేతల కూటమి ఇండియా ఫ్లోర్ లీడర్లు, మణిపూర్‌లో పర్యటించిన 21 మంది ఎంపీలతో కూడిన ప్రతినిధి బృందం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును నేడు ఉదయం 11.30 గంటలకు కలుసుకోనున్నారు. ఈ ప్రతినిధి బృందానికి రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సారథ్యం వహించనున్నారు. మణిపూర్‌లో పరిస్థితిని ఈ సందర్భంగా వారు రాష్ట్రపతికి వివరించనున్నారు.

హర్యానాలో మత ఘర్షణలు చెలరేగడం, పార్లమెంటు పనితీరు వంటి అంశాలను కూడా ప్రతినిధి బృందం రాష్ట్రపతితో చర్చించే అవకాశం ఉంది. మే 3న జాతుల ఘర్షణ తలెత్తిన మరుసటి రోజు ఈ ఘటన చోటుచేసుకుంది. ఇద్దరు మహిళలను వివస్త్రగా ఊరేగించినట్టు కనిపిస్తున్న ఆ ఘటన మే 4న జరిగింది. మణిపూర్ హారర్‌పై సోషల్ మీడియాలో జూలై 19న వచ్చిన వీడియో దేశవ్యాప్తంగా సంచలనమైంది. దీనిపై ఇటీవల సీబీఐ దర్యాప్తు చేపట్టి ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఐపీసీ, ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నప్పటి నుంచి 180 మంది ప్రాణాలు కోల్పోయారు.

## హర్యానాలో హింస..

- రెండు వర్గాల మధ్య ఘర్షణల్లో నలుగురి మృతి!
- నుహ్ జిల్లాలో యాత్ర చేపట్టిన విశ్వ హిందూ పరిషత్ యాత్రను అడ్డుకున్న ఓ వర్గం యువకులు
- పలు వాహనాలకు నిప్పు, రాళ్లు రువ్వుకున్న అల్లరి మూకలు
- నుహ్ సహా పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ



హర్యానా : మణిపూర్ మంటలు చల్లారాయని అనుకునేలోపే.. హర్యానాలో హింస చెలరేగింది. సోమవారం నుహ్ జిల్లాలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ గొడవల్లో నలుగురు చనిపోగా, 30 మందికి పైగా గాయపడ్డారు. దీంతో నుహ్ జిల్లాలో పోలీసులు కర్ఫ్యూ విధించారు. ప్రస్తుతం అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘర్షణల వెనుక కుట్ర కోణం ఉందని అనుమానిస్తున్నామని రాష్ట్ర మంత్రి అనిల్ విజ్ అన్నారు. 'బ్రిజ్ మండల్ జలాభిషేక్ యాత్ర'ను సోమవారం విశ్వ హిందూ పరిషత్ చేపట్టింది. అయితే గురుగ్రామ్ - అల్వార్ నేషనల్ హైవే వద్దకు యాత్ర చేరుకోగానే ఓ వర్గం యువకులు అడ్డుకున్నారు. దీంతో ఇరువైపులా ఘర్షణ చోటు చేసుకుంది. ఈ గొడవల్లో ఇద్దరు హోంగార్డులు చనిపోయారు.

ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలకు అల్లరి మూకలు నిప్పుపెట్టాయి. సాయంత్రానికి పలు ప్రాంతాలకు ఈ హింస వ్యాప్తి చెందింది. ఈ ఘటన నేపథ్యంలో నుహ్ లోని నల్హర్ మహదేవ్ మందిర్ లో 2,500 మందికి పైగా చిక్కుకుపోయారు. ఈ గుడిలో ఉన్న వారిని టార్గెట్ చేసుకుని అల్లరి మూకలు రాళ్ల దాడికి దిగాయి. సమీపంలోని కొండపైకి ఎక్కి కాల్పులు జరిపాయి. దీంతో కొన్ని గంటలపాటు లోపల ఉన్న వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపారు.

తర్వాత పోలీసులు వారిని కాపాడారు. ఈ ఘటన జరిగిన కొద్దిసేపటికి ఓ వర్గం కట్టడానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. సోహ్నా మనేశ్వర్, పటౌడి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవల్ని నిలిపేశారు. ఇద్దరు యువకుల్ని హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడు మోనూ మనేసరే ఈ ఘర్షణలకు కారణమని ఆరోపణలు వస్తున్నాయి.

### కేంద్రంపై అవిశ్వాస తీర్మానంపై

# లోక్‌సభలో చర్చ వచ్చేవారం

- మూడు రోజులపాటు చర్చ
- ప్రధాని మోదీ సమాధానం వచ్చే గురువారం
- ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టిన అమిత్ షా
- రాజ్యసభలో మణిపూర్ అంశంపై పట్టువీడని ప్రతిపక్షాలు



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై లోక్ సభలో వచ్చేవారం మూడు రోజులపాటు చర్చ జరగనుంది. ఈ చర్చను ఈనెల 8, 9, 10 తేదీల్లో చేపట్టటానికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అధ్వర్యంలో నిన్న జరిగిన సభా కార్యక్రమాల సలహా సంఘం సమావేశంలో నిర్ణయించారు. సుదీర్ఘ చర్చ అనంతరం ప్రధానమంత్రి మోదీ 10వ తేదీన సమాధానం ఇస్తారు.

అయితే.. తాము ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై వెంటనే చర్చను చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు సలహా సంఘం సమావేశం నుంచి వాకౌట్ చేశారు. ఈ చర్చ పూర్తయ్యే వరకు సభ ఇతర ఏ అంశాన్ని చేపట్టకూడదని వారు డిమాండ్ చేశారు.

గతవారం కాంగ్రెస్ పార్టీ లోక్ సభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి ఉన్న మద్దతును అంచనా వేసిన స్పీకర్ ఓం బిర్లా దానిని అనుమతించి చర్చ జరిగే తేదీలను అందరితో చర్చించిన తరువాత నిర్ణయిస్తామని చెప్పారు. మొదటిసారిగా మోదీ ప్రభుత్వం 2018లో అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొంది. లోక్ సభలో అధికార బీజేపీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నందున ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బందేమీ లేదు.

ప్రస్తుత పార్లమెంటు వర్షాకాల సమావేశాలు గతనెల 20న ప్రారంభమైన ప్పటినుంచి దాదాపు 3 మాసాలుగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక అల్లర్లపై చర్చను చేపట్టి దానికి ప్రధానమంత్రి సమాధానం ఇవ్వాలని ఉభయ సభల్లో ప్రతిపక్షాలు గట్టిగా పట్టుబడుతూ వచ్చాయి. దీనివలన రెండు సభలు తరచుగా వాయిదా పడుతూ వచ్చాయి.

మణిపూర్ పై సమాధానం ఇవ్వటానికి ప్రధాని మోదీత అంగీకరించనందున... లోక్ సభలో ప్రతిపక్షాలు వ్యూహాత్మకంగా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. దీనిపై చర్చలో మణిపూర్ అంశాన్ని విస్తృతంగా ప్రస్తావించి తప్పనిసరిగా ప్రధానమంత్రి స్పందించేలా చేయడం ప్రతిపక్షాల వ్యూహం.

వివాదాస్పద ఢిల్లీ బిల్లు లోక్ సభలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ నిన్న లోక్ సభలో ఢిల్లీ ఆర్డినెన్స్ రీ ప్లేస్‌మెంట్ బిల్లును ప్రవేశపెట్టారు. ఢిల్లీ ప్రభుత్వ ఉన్నతాధికారుల నియామకాలు, బదిలీలకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వానికి సముచిత అధికారం ఉందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. మోదీ ప్రభుత్వం మే 19న ఈ తీర్పును నిర్వీర్యం చేయటానికి ఒక ఆర్డినెన్సును జారీ చేసింది. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున ఆ ఆర్డినెన్స్ స్థానంలో ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంత సవరణ బిల్లు, 2023ని నిన్న లోక్ సభలో ప్రవేశపెట్టారు.

ఈ బిల్లును చేపట్టే అధికారం పార్లమెంట్‌కు లేదంటూ ప్రతిపక్షాలు అభ్యంతరాలు లేవనెత్తగా.. గృహశాఖామంత్రి అమిత్ షా స్పందిస్తూ ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతం కనుక దానికి సంబంధించిన ఏ విషయంపైనైనా చట్టం చేసే అధికారం పార్లమెంటుకు ఉందని.. ప్రతిపక్షాలు ఈ విషయాన్ని రాజకీయం చేస్తున్నాయని నొక్కి వక్కాణించారు.

ఢిల్లీ ఆర్డినెన్స్‌లో కేంద్ర ప్రభుత్వం పొందుపరచిన కొన్ని అంశాలకు సంబంధించి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లులో కొన్ని మార్పులు చేశారు. పాలనకు సంబంధించి ఎటువంటి చట్టం చేసే అధికారం ఢిల్లీ శాసనసభకు లేదన్న ప్రతిపాదనను బిల్లు నుంచి విరమించుకున్నారు. ఢిల్లీ ప్రభుత్వ ఉన్నతాధికారుల నియామకాలు, బదిలీలకు సంబంధించి తగు సిఫారసు చేయటానికి ఒక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తూ బిల్లులో ప్రతిపాదించారు. ఈ కమిటీకి ఢిల్లీ ముఖ్యమంత్రి అధ్యక్షత వహిస్తారు.. రాష్ట్ర ప్రభుత్వ ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ విధంగా.. ఉన్నతాధికారుల నియామకాలు, బదిలీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ ఇష్టాయిష్టాలు కొనసాగే అవకాశం ఉంది. ఒడిశాలో అధికారంలో ఉన్న బిజూ జనతాదళ్ ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు తమ మద్దతును ప్రకటించింది. లోక్ సభలో బీజేపీకి స్పష్టమైన మెజార్టీ ఉన్నందున దిగువ సభలో అధికార పక్షానికి ఎటువంటి ఇబ్బందిలేదు. రాజ్యసభలో మోదీ ప్రభుత్వానికి మెజార్టీ లేనప్పటికీ కొన్ని ప్రాంతీయ పార్టీలు, ఇతరుల మద్దతుతో ఈ వివాదాస్పద బిల్లును ఆమోదించుకోగలమని మోదీ ప్రభుత్వం విశ్వాసంతో ఉంది.

## ప్రధాని మోడీకి ప్రతిష్టాత్మక పురస్కారం



పూణే : ఏడేళ్ల తరువాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) అధినేత శరద్ పవార్ ఒకే వేదికపై కన్పించారు. ఈ సందర్భంగా వేదికపై ఇద్దరు నేతలు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ప్రధాని మోడీకి పుణేలో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ అవార్డు ప్రధానోత్సవం సందర్భంగా కలవడం జరిగింది . ఈ కార్యక్రమానికి ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కూడా హాజరయ్యారు. అయితే, ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్టు ముందేగానే శరద్‌పవార్ ప్రకటించారు. మహారాష్ట్ర సీఎం షిండే, డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ కూడా లోకమాన్య తిలక్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడి కూటమికి రూపకల్పన చేసిన శరద్‌పవార్‌కు అజిత్‌పవార్ షాకిచ్చి.. బీజేపీతో ఆయన జతకట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆయన డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు.

**మరపురాని క్షణం: ప్రధాని మోడీ..**

లోకమాన్య తిలక్ జాతీయ అవార్డుతో సత్కరించడంపై ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఇది మరపురాని క్షణమంటూ పేర్కొన్నారు. ఈ పురస్కారానికి వచ్చిన మనీని నమామి గంగే ప్రాజెక్టుకు విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నానన్నారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు ఈ అవార్డును అంకితం చేయాలనుకుంటున్నానని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో లోకమాన్య తిలక్ పాత్ర.. సహకారం ఎప్పటికీ అదర్శమని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

## జాక్‌పాట్ కొట్టిన కుక్క..

- ఓలా కంపెనీలో ఉద్యోగం.. - మనసు దోచేసిన సీఈవో

ఢిల్లీ : జంతుప్రేమికులకు కుక్కలంటే చాలా ఇష్టం. అవి చూపించే విశ్వాసానికి ప్రతిఫలంగా.. చాలామంది వాటిని తమ పిల్లల్లాగే పెంచుకుంటారు. ఒక్కసారి వారి పట్ల కాస్త ప్రేమ చూపిస్తే చాలు.. అవి జీవితాంతం రుణపడి ఉంటాయి. 100 రెట్ల ప్రేమను తమ యజమానిపై చూపి స్తాయి. అపద వచ్చినప్పుడల్లా తమ యజమానిని కాపాడటంలో ముందుంటాయి. అందుకే వాటికి తమ ఇంట్లో ఒక ప్రత్యేక స్థానం ఇచ్చి, కుటుంబ సభ్యుల్లో ఒకరిగా వాటికి గౌరవం ఇస్తారు.

అంతేకాదు.. ఓలా ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు, సీఈవో భవిష్ అగర్వాల్ అయితే.. ఓ అడుగు ముందుకేసి, ఒక కుక్కకు తన సంస్థలో ఉద్యోగిగా బంపరాఫర్ ఇచ్చాడు. ఆ కుక్కకు 'బిజిలీ' అనే పేరు పెట్టి.. దానికి కేటాయించిన ఐడీ కార్డ్‌ని ట్విటర్ మాధ్యమంగా షేర్ చేశాడు. దానికి '440 వీ' అనే ఎంప్లాయి ఐడీ కోడ్ కూడా కేటాయించడంతో పాటు.. ఆ ఐడీ కార్డ్‌పై బిజిలీ బ్లడ్ గ్రూప్ ' పావ్ + వీఈ' అని కూడా మెన్షన్ చేసి ఉంది. అంతేకాదండోయ్.. ఒకవేళ ఆఫీసులో ఉన్న ఉద్యోగులకు ఏమైనా అవసరమైతే, 'స్లాక్' అనే మెసేజ్ ప్లాట్‌ఫార్మ్ ద్వారా బిజిలీని సంప్రదించవచ్చు. బిజిలీ ఐడీ కార్డులో ఆఫీస్ అడ్రస్‌ని కూడా పొందుపరచడం జరిగింది. ట్విటర్ మాధ్యమంగా బిజిలీ ఐడీ కార్డ్‌ని షేర్ చేస్తూ.. 'మా కొత్త ఆఫీస్ కొలీగ్' అనే క్యాప్షన్ జోడించాడు.



## మస్క్‌కు షాక్.. ప్రధాన కార్యాలయంపై 'ఎక్స్'లోగో తొలగింపు

- ఇటీవలే ఎక్స్‌గా మారిన ట్విట్టర్ -

శాన్ ఫ్రాన్సిస్కోలోని ప్రధాన కార్యాలయంపై పెద్ద లోగో ఏర్పాటు లోగోను అనుమతి లేకుండా ఏర్పాటు చేశారన్న నగరపాలక యంత్రాంగం



శాన్‌ఫ్రాన్సిస్‌కో: అమెరికా కుబేరుడు ఎలాన్ మస్క్ కు అ దేశంలోని శాన్ ఫ్రాన్సిస్కో నగర యంత్రాంగం షాకిచ్చింది. ఎక్స్ (గతంలో ట్విట్టర్) ప్రధాన కార్యాలయంపై ఏర్పాటు చేసిన లోగోను తొలగించింది. ఇటీవలే ట్విట్టర్ పిట్ట స్థానంలో ఎక్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యలో బిల్డింగ్ పై పెద్ద లోగోను ఏర్పాటు చేశారు. అయితే లోగోలో ఏర్పాటు చేసిన ప్రకాశవంతమైన లైట్ల కారణంగా రాత్రి పూట ఆ కాంతి నేరుగా తమ కళ్లలోకి వెళ్తోందని, దాని వల్ల తమ నిద్రకు భంగం కలుగుతోందంటూ 24 మంది స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో నగర యంత్రాంగం లోగోను తొలగించింది.

ఈ సందర్భంగా శాన్ ఫ్రాన్సిస్కో భవనాల తనిఖీ విభాగం అధికారి పాట్రిక్ హన్నన్ మాట్లాడుతూ... లోగోను అనుమతి లేకుండా ఏర్పాటు చేశారని చెప్పారు. దాని నుంచి వెలువడుతున్న కాంతి వల్ల తమకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని స్థానికులు ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో తమ బృందం లోగో ఏర్పాటును సమీక్షించిందని, నిబంధలనకు విరుద్ధంగా లోగో ఉందని గుర్తించారని.. దీంతో దాన్ని తొలగించామని చెప్పారు.

## పాకిస్థాన్ గగనతలంలో తక్కువ ఎత్తులో ప్రయాణించవద్దు...

- విమానయాన సంస్థలకు యూరోపియన్ ఏజెన్సీ హెచ్చరిక
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామంటున్న పాక్
- పాక్‌ను నమ్మని పాశ్చాత్య దేశాలు!
- పాక్ గగనతలం ప్రమాదకరమన్న ఈఏఎస్ఏ
- ఈఏఎస్ఏ ప్రకటనను కొట్టిపారేసిన పాక్ వర్గాలు

బ్రస్సెల్స్: ఉగ్రవాద వ్యతిరేక చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నప్పటికీ పాకిస్థాన్‌పై పాశ్చాత్య దేశాలకు అనుమానాలు తొలగిపోవడంలేదు. తాజాగా, ఈఏఎస్ఏ (యూరోపియన్ ఏవియేషన్ సేఫ్టీ ఏజెన్సీ) చేసిన హెచ్చరికే అందుకు నిదర్శనం. పాక్ గగనతలంలో ప్రయాణించేటప్పుడు తక్కువ ఎత్తులో వెళ్లవద్దని విమానయాన సంస్థలను ఈఏఎస్ఏ అప్రమత్తం చేసింది. పాక్ గగనతలంలో 260 అడుగుల కంటే తక్కువ ఎత్తులో పయనించడం అంటే ప్రమాదాన్ని ఆహ్వానించడమేనని పేర్కొంది. పాక్‌లో పలు ముష్కర మూకలు ఉన్నాయని, వారి వద్ద పోర్టబుల్ విమాన విధ్వంసక ఆయుధాలు ఉన్నాయని వెల్లడించింది. ముఖ్యంగా, వారి వద్ద తక్కువ ఎత్తులో వెళ్లే విమానాలను కూల్చగల శక్తిమంతమైన ఆయుధాలు (మొబైల్ రాకెట్ లాంచర్లు, మ్యాన్ ప్యాడ్స్) ఉన్నాయని ఈఏఎస్ఏ స్పష్టం చేసింది. ఈ ప్రకటన వచ్చే ఏడాది జనవరి 31 వరకు వర్తిస్తుందని పేర్కొంది. అయితే, ఈఏఎస్ఏ ప్రకటనను పాకిస్థాన్ సివిల్ ఏవియేషన్ అథారిటీ, పాకిస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఆపరేటర్ల సంఘం (ఏఓఏ) తప్పుబట్టాయి. పాకిస్థాన్ గగనతలం ప్రమాదకరమైనదని పేర్కొనడం అర్థరహితమని, ఈఏఎస్ఏ ఆ ప్రకటనను వెనక్కి తీసుకోవాలని ఏఓఏ డిమాండ్ చేసింది. పాక్ గగనతలం అన్ని రకాల విమానయాన కార్యకలాపాలకు సురక్షితం అని పాక్ సివిల్ ఏవియేషన్ అథారిటీ పేర్కొంది.

# భారీవర్షాలకు చైనా అతలాకుతలం

**11మంది మృతి, 27 మంది గల్లంతు**







బీజింగ్: చైనా రాజధాని బీజింగ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షాల కారణంగా 11 మంది మృతి చెందగా, 27 మంది గల్లంతయ్యారు. బీజింగ్‌ను అత్యంత బలమైన తుఫాను తాకిందని, ఒక్క రోజులో 190.3 మిమీ వర్షం కురిసి కోటీ 60 లక్షల మందికి పైగా ప్రజలను ప్రభావితం చేసిందని అధికారులు తెలిపారు. తుఫాన్ విధ్వంసంలో ఒక రైలు చిక్కుకుపోగా ప్రయాణికులకు రక్షించేందుకు సైనిక హెలికాప్టర్లను రంగంలోకి దించారు. శనివారం నుంచి కురిసిన భారీ వర్షాలు బీజింగ్ నగరం, దాని పరిసర ప్రాంతాలను ముంచెత్తాయి. జులై నెల సగటు వర్షపాతం మొత్తం కేవలం 40 గంటల్లో బీజింగ్‌లో కురిసింది. 26 మంది సైనికులు, నాలుగు హెలికాప్టర్‌లతో కూడిన మిలిటరీ యూనిట్ మంగళవారం తెల్లవారుజామున బీజింగ్‌లోని మెంటౌగౌ జిల్లాలో రైలు స్టేషన్‌లో, చుట్టుపక్కల చిక్కుకుపోయిన ప్రజలకు ఆహార ప్యాకెట్లను అందజేసింది. మంగళవారం దాదాపు 400 విమానాలు రద్దు చేశారు. బీజింగ్‌లోని రెండు విమానాశ్రయాలలో విమానాలు గంటల కొద్దీ ఆలస్యం అవుతున్నాయన్నారు. బీజింగ్‌లోని ఫాంగ్‌షాన్, మెంటౌగౌతో సహా ప్రాంతాలు వరదనీటి కారణంగా తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. మూడు రైళ్లు వరదల్లో చిక్కుకున్నాయి. బీజింగ్‌లోని నైరుతి ఫాంగ్‌షాన్ పరిసరాల్లో వరద నీటిలో సగం మునిగిపోయిన బస్సులు కనిపించాయి. సోమవారం హై-స్పీడ్ రైలు రైళ్లు 30 గంటల పాటు ట్రాక్‌లపై చిక్కుకున్నాయి. ఆకస్మిక వరదల వల్ల కొండచరియలు విరిగిపడే ప్రమాదం పొంచి ఉండటంతో వాతావరణశాఖ అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. గల్లంతయిన వారి కోసం రెస్క్యూ బృందం గాలింపు చర్యలు చేపట్టాలని అధ్యక్షుడు జి జిన్‌పింగ్ ఆదేశించారు. వీలైనంత వరకు ప్రాణనష్టాన్ని తగ్గించాలని, వీలైనంత త్వరగా పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## ఆహార సంక్షోభం దిశగా ప్రపంచం



న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా జరుగుతున్న విపరీత పరిణామాలతో ప్రపంచం ఆహార సంక్షోభం దిశగా పయనిస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉక్రెయిన్ యుద్ధం, ప్రకృతి విపత్తులు, దాడులు, తిరుగుబాటులతో అంతర్జాతీయంగా నిత్యావసరాల ధరలు ఇప్పటితో పోలిస్తే మరింత పెరుగుతాయన్న ఆందోళనలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థ దెబ్బతిన్న విషయాన్ని అంతర్జాతీయ సంస్థలు గుర్తు చేస్తున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆహార సంక్షోభం ప్రపంచాన్ని అతలాకుతలం చేయక తప్పదని హెచ్చరిస్తున్నాయి. భారతదేశంలోనూ ఆ ప్రభావం స్పష్టంగా కనపడుతోంది. దేశంలో అకాల వర్షాల కారణంగా టమాటా సహా కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. దాదాపు అన్ని నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజలుకు అందుబాటులో లేని స్థాయిలో మండిపోతున్నాయి. నెల రోజులుగా దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ఆకాశాన్నంటుతున్న టమాటా ధరలపై కేంద్రం స్పందించి దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో రాయితీపై టమాటా అందజేసి వినియోగదారులకు ఉపశమనం కలిగించేందుకు చర్యలు చేపట్టింది. టమాటాలు మాత్రమే కాదు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు సైతం పైపైకి ఎగిసి పడుతున్నాయి. సాధారణంగా భారతీయ వంటకాల్లో వినియోగించే ప్రధాన నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగిపోతున్నాయి. 2023 జూన్‌లో ఆహార ద్రవ్యోల్బణం 4.49 శాతంగా నమోదైంది. పేద వర్గాల ప్రధాన ఆహారం బియ్యం, గోధుమ. గత సంవత్సరం గోధుమల సేకరణ తక్కువ జరగడంతో అవి వినియోగించే రాష్ట్రాల్లో కూడా కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా చౌక ధరల దుకాణాల ద్వారా పెద్ద మొత్తంలో బియ్యం అందిస్తోంది. కొవిడ్ నేపథ్యంలో 2020 ఏప్రిల్ నుంచి 2022 డిసెంబర్ వరకు ప్రభుత్వం ప్రతి వ్యక్తికి నెలకు 10 కిలోల గోధుమలు/బియ్యం అందించింది. ఇది రేషన్‌కార్డుదారులు బహిరంగ మార్కెట్ నుంచి కొనుగోలు చేయాల్సిన అవసరం తగ్గించింది. ఇప్పుడు అదనపు పరిమాణంలో జారీచేయని నేపథ్యంలో దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలు గోధుమలు లేదా బియ్యం తప్పనిసరిగా మార్కెట్ ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని రైతులు, వినియోగదారులు చెబుతున్నారు. ప్రపంచానికి అవసరమైన బియ్యంలో 40 శాతం వరకు భారతదేశమే సరఫరా చేస్తుంది. అయితే రుతుపవనాలు అస్థిరంగా కొనసాగిన కారణంగా కేంద్రం బాస్మతీయేతర బియ్యం ఎగుమతిని నిషేధిస్తూ జూన్ 20న నిర్ణయం తీసుకుంది. అయినా నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు సామాన్యుడిని భయపెడుతున్నాయి. కూరగాయల ధరలు మరో నెల రోజుల్లో అదుపులోకి రావచ్చని రైతులు, వ్యాపారవర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఉక్రెయిన్‌పై రష్యా బాంబుల వర్షం

**ఉక్రెయిన్ అధ్యక్షుడి సొంత నగరంపై రష్యా దాడి - ఆరుగురు మృతి**

కీవ్: ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ సొంత నగరమైన క్రివ్యిరిహ్‌పై రష్యా బాంబుల వర్షం కురిపించింది. ఉక్రెయిన్ ఎదురుదాడులను నిర్వీర్యం చేసే క్రమంలోనే.. రష్యా సోమవారం ఈ క్షిపణి దాడులు చేసింది. ఈ దాడిలో పదేళ్ల బాలికతో పాటు మొత్తం ఆరుగురు మృతి చెందగా... 75 మంది గాయపడ్డారు. ఈ ఘటనలో ఒక అపార్ట్‌మెంట్‌తో పాటు యూనివర్సిటీ తీవ్రంగా దెబ్బతిన్నాయి. శిథిలాల కింద ఇరుక్కున్న వారిని రెస్క్యూ అపరేషన్‌తో బయటకు తీస్తున్నారు. రష్యా చేసిన ఈ దాడులపై ఉక్రెయిన్ అంతరంగిక మంత్రి తీవ్రంగా మండిపడ్డారు. పౌర నివాసాలపై దాడి చేయకూడదనే సాంప్రదాయం ఉన్నప్పటికీ.. రష్యా దాన్ని ఉల్లంఘించిందని, అపార్ట్‌మెంట్లపై విరుచుకుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. రష్యా వాదన మాత్రం మరోలా ఉంది. తాము కేవలం ఉక్రెయిన్ సైనిక స్థావరాలపైనే దాడులు చేస్తున్నట్టు రష్యా తెలిపింది. కాగా.. ఉక్రెయిన్‌లో రష్యా ఆక్రమించిన భూభాగాల్ని తిరిగి పొందేందుకు ఉక్రెయిన్ ఇటీవల తన దాడుల్ని ఉధృతం చేసింది. నాటో కూటమి ఇచ్చిన ఆధునిక ఆయుధాలతో రష్యాపై విరుచుకుపడుతోంది.

ఆదివారం మాస్కోపై డ్రోన్ దాడులకి తెగపడింది. ఈ దాడి చేసిన మరుసటి రోజు... జెలెన్‌స్కీ ఒక ప్రకటన చేశారు. రష్యాకు యుద్ధం తిరిగి వస్తోందని హెచ్చరించారు. ఈ యుద్ధం క్రమేపీ రష్యా భూభాగంలోకి వెళ్లోందని.. ఇది తప్పనిసరైన, సహజమైన, సముచితమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే... జెలెన్‌స్కీ సొంత నగరంపై రష్యా క్షిపణి దాడులకు పాల్పడింది. మరోవైపు... రష్యా విదేశాంగ శాఖ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ సైతం జెలెన్‌స్కీ వ్యాఖ్యలకు అప్పుడే కౌంటర్ ఇచ్చారు. ఉక్రెయిన్ సైన్యంలోని అశక్తత రోజురోజుకూ బయటపడుతోందని, నాటో కూటమి ఇచ్చిన ఆధునిక ఆయుధాలను కూడా సరిగ్గా ఉపయోగించుకోలేక పోతోందని చెప్పారు. ఓవైపు ఈ యుద్ధం ఆపేందుకు ఇతర దేశాలు ప్రయత్నిస్తుంటే.. ఉక్రెయిన్, రష్యా మాత్రం పరస్పర దాడులతో యుద్ధాన్ని తీవ్రతరం చేస్తున్నాయి.

## మానవ అక్రమ రవాణా కేసులో భారతీయుడికి జైలు శిక్ష

**యూఎస్ అభ్యర్థన మేరకు కెనడాలో అరెస్టు**

టొరెంటో: కెనడాలో ఉంటున్న భారతీయుడికి మానవ అక్రమ రవాణా కేసులో ఐదేళ్ల జైలు శిక్ష ఖరారు చేశారు. కెనడాలో నివాసముంటున్న సిమ్రాన్ జిత్ షల్లీ సింగ్(40)కు అమెరికాలో అల్బనీలోని యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు ఐదేళ్ల జైలు శిక్షతోపాటు 250,000 అమెరికన్ డాలర్ల జరిమానా విధించింది. సింగ్ మొదటగా ఆరుగురిని అక్రమ రవాణా చేయగా న్యూయార్క్ లో ఉండగా మరో ముగ్గురిని అక్రమ రవాణా చేసినట్లు అంగీకరించాడు. యూఎస్ అభ్యర్థన మేరకు సింగ్‌ను 2022 జూన్ 28న కెనడాలో అరెస్టు చేశారు. ఈ ఏడాది మార్చిలో అతడిని విచారణ నిమిత్తం కెనడా నుండి అమెరికా రప్పించారు. విచారణలో మార్చి 2020 నుండి మార్చి 2021 మధ్యలో అతను అనేక మంది భారతీయులను కెనడా నుండి అమెరికాకు అక్రమంగా రవాణా చేసినట్టు తేలింది. నిందితుడు సెయింట్ లారెన్స్ నదిలో పడవల ద్వారా అమెరికాకు తరలించే వాడని అల్బనీ పోలీసులు తెలిపారు. గతంలో ఇదే నదిలో నలుగురు భారతీయులు, నలుగురు రోమానియన్ల మృతదేహాలను గుర్తించామని.. అప్పుడే ఈ ఉదంతం మొత్తం వెలుగులోకి వచ్చినట్లు అల్బనీ పోలీసులు తెలిపారు. కొంతమంది అక్రమ వలసదారులు సమర్పించిన డాక్యుమెంట్ల ఆధారంగా చూస్తే సింగ్ బాధితుల వద్ద నుండి 5000 నుండి 35000 అమెరికన్ డాలర్ల వరకు వసూలు చేసేవాడని తేలింది. ఈ నేరారోపణలన్నిటిలోనూ సింగ్ దోషిగా తేలడంతో న్యూయార్క్ అల్బనీలోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి మెయ్ ఏ.డి. అగోస్టినో నిందితుడికి మొదట ఐదేళ్ల కారాగార శిక్ష విధిస్తూ దీన్ని 15 ఏళ్ల వరకూ పొడిగించే ఆవకాశముందని అన్నారు. జైలు శిక్ష తోపాటు సింగ్‌కు 2,50,000 యూఎస్ డాలర్ల జరిమానా కూడా విధించారు. జైలు శిక్ష ఈ ఏడాది డిసెంబర్ 28 నుండి అమల్లోకి వస్తుందని తీర్పునిచ్చారు.

# పార్లమెంటు సాక్షిగా మీ బండారం బట్టబయలైంది

## ఇప్పుడు నిజం చెప్పిన కేంద్రాన్ని కూడా బూతులు తిట్టించగలవా?

MISSING

MISSING

2019 నుండి 2021 వరకు మూడేళ్ళలో ఏపీలో మొత్తం **7,918 మంది బాలికలు, 22,278 మంది మహిళలు మిస్సింగ్**




## పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేసారు

# 30,196 కుటుంబాలలో ఆవేదన నింపారు

| సంవత్సరం | 18 ఏళ్ళ లోపు బాలికలు | 18 ఏళ్ళు పైబడిన మహిళలు | మొత్తం మిస్సింగ్ కేసులు |
|---|---|---|---|
| 2019 | 2,186 | 6,252 | 8,438 |
| 2020 | 2,374 | 7,057 | 9,431 |
| 2021 | 3,358 | 8,969 | 12,327 |
| మొత్తం | 7918 | 22,278 | 30,196 |



